Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
# రాయలసీమ జిల్లాలు
శనివారం | 13 జూలై 2024 | పేజీలు 8

# మంగంపేట నిర్వాసితులకు పునరావాస పనులను వేగవంతం చేయండి : కలెక్టర్



**అన్నమయ్య సూర్య వాస్తవం:** మంగంపేట నిర్వాసితులకు పునరావాస పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, మంగంపేట బేరైట్స్ ప్రాజెక్టుపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా ఏపీఎండిసి అధికారి మంగంపేటలో గల బేరైట్స్ ప్రాజెక్టుపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివిధ అంశాలను కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, మంగంపేట బేరైట్స్ ప్రాజెక్టు నిర్వాసితులకు చేపడుతున్న పునరావాస పెండింగ్ పనుల గురించి ఆర్ అండ్ బి, హౌసింగ్, ఆర్డబ్ల్యూఎస్, విద్యుత్, తదితర శాఖలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని వారిని ఆదేశించారు. భూ సేకరణ మరియు పట్టాల పంపిణీలో ఏవైనా పెండింగ్ పనులు ఉంటే త్వరగా వాటిని పూర్తి చేయాలని డిఆర్ఓ మరియు తాసిల్దార్ను ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, డిఆర్ఓ సత్యనారాయణ రావు, రాజంపేట ఆర్డీవో మోహన్ రావు, ఆర్ అండ్ బి ఎస్ ఈ సహదేవరెడ్డి, పిడి హౌసింగ్ సాంబశివయ్య, గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారి ప్రసన్నకుమార్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ అధికారి దయాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఐదు రోజులైనా దొరకని వాసంతి మృతదేహం ఆచూకీ?

**-మృతదేహం కోసం పోలీసుల విస్తృత గాలింపు**



**కర్నూలు ప్రత్యేక ప్రతినిధి (సూర్య వాస్తవం):** నంద్యాల జిల్లాలోని ముచ్చు మర్రిలో అత్యాచారం, హత్యకు గురైన బాలిక వాసంతి మృతదేహం కోసం 4వ రోజు కూడా పోలీసులు గాలింపు కొనసాగిస్తున్నా రు. ఎన్డీఆర్ ఎఫ్, ఎస్డీఆర్ ఎఫ్ బృందాలు, స్థానిక మత్స్యకారుల సహాయంతో కలిసి వెతుకుతున్నారు. జులై 7వ తేదీ నుంచి బాలిక కనిపించకుండా పోయింది. ముగ్గురు మైనర్ బాలురను ఇప్పటికే పోలీసులు అదు పులోకి తీసుకొని నాలుగు రోజులుగా విచారిస్తున్నారు. బాలికపై అత్యాచారం, హత్య చేసి ముచ్చుమర్రి ఎత్తిపోతల కాలువలో పడేసామని సదరు మైనర్ బాలురు చెప్పారు. దీంతో మొదట కాలువలో ఒక చోట పడేసామని చెప్పిన మైనర్ బాలురు.. ఆ తరువాత కాలువలో పంప్ హౌస్ సమీపంలో పడేసా మని మరోసారి చెప్పారు. అయితే, ముచ్చుమర్రి ఎత్తి పోతల అప్రోచ్ కాలువలో 9వ తేది సాయంత్రం నుంచి బాలిక మృతదేహం కోసం గాలింపు చర్యలు కొనసాగు తున్నాయి. ఆధునిక కెమె రాలు నీటిలోకి పంపి గాలించిన సిబ్బంది.. అయి నా చిన్నారి మృతదేహం జాడ దొరకలేదు.అయితే, మరోవైపు బాలిక తల్లిదండ్రులు, బంధువులు, గ్రామస్థులు నందికొట్కూరు పోలీస్ స్టేషన్లో ఆందోళనకు దిగారు. అదృశ్యమైన వాసంతిని ఐదు రోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు ఆమె ఆచూకీ

మిగతా 2లో

# ప్రభుత్వాస్పత్రి ప్రతిష్ట పెంచండి

**-అనంతపురం కార్పొరేషన్ కమిషనర్/యువ ఐఏఎస్ మేఘ స్వరూప్ ఆదేశం**

**- పెద్దాస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన కమిషనర్**

**- అన్ని వార్డులతో పాటు పరిసరాల పరిశీలన**

**- సీసీ కెమెరాల పని తీరుపై ప్రత్యేక ఆరా**

**- అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల కదలికలపై నిఘా పెంచాలని ఆదేశం**



**అనంతపురం వైద్యం (సూర్య వాస్తవం):** ప్రభుత్వాస్పత్రిలో పని చేసే అన్ని స్థాయిల ఉద్యోగులు తమ విధులను సక్రమంగా నిర్వర్తించి ఆస్పత్రి ప్రతిష్ట పెంచేలా పని చేయాలని యువ ఐఏఎస్/అనంతపురం నగర పాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్ ఆదేశించారు. ఈ నెల 9న జరిగిన ఉమ్మడి అనంతపురం జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో అనంతపురం పెద్దాస్పత్రిలోని సమస్యలు, అక్కడి అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు కొందరు డ్యూటీలు ఎగ్గొట్టి, అమ్మాయిలు, మహిళల వెంటబడుతూ వేధిస్తున్నట్లు ప్రజా ప్రతినిధులు తీవ్ర ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. సమగ్ర విచారణ చేయించి కఠిన చర్యలు తీసుకుంటానని కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ప్రజా ప్రతినిధులకు హామీఇచ్చిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో కలెక్టర్ వినోద్ ఆదేశాలతో కమిషనర్ మేఘ స్వరూప్ పెద్దాస్పత్రిని సందర్శించారు. పీడియాట్రిక్, మెడికల్, ఆర్థో విభాగలను ఆయన సందర్శించారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు, ఆర్.ఎం.ఓలు డాక్టర్ గుజ్జల హేమలత, డాక్టర్ పద్మజతో కలసి ఆయన వివిధ విభాగలతో పాటు ఆస్పత్రి పరిసరాలను పరిశీలించారు. వార్డుల్లో ఏమేం సమస్యలు ఉన్నాయో రోగులతో పాటు ఉద్యోగులను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రికి కావాల్సిన ముఖ్యమైన పరికరాల గురించి తెలుసుకున్నారు. మందుల నిల్వలపైనా

మిగతా 2లో

# బ్యాంకర్లు వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యాలను అధిగమించాలి

**- కలెక్టర్ శ్రీధర్ చామకూరి**

**అన్నమయ్య సూర్య వాస్తవం:** అన్నమయ్య జిల్లాకు సంబంధించి 2024- 25 లో రూ.13102 కోట్లతో జిల్లా వార్షిక రుణ ప్రణాళిక ఆమోదించడం జరిగిందని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన బ్యాంకర్లతో జిల్లా సంప్రదింపుల కమిటీ(డిసిసి)మరియు జిల్లా స్థాయి సమీక్ష కమిటీ (డిఎల్ఆర్సి)సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 2023- 24 ఆర్థిక సంవత్సరంలో నాల్గవ త్రైమాసికం మార్చి 31 నాటికి బ్యాంకులు సాధించిన ప్రగతి, అలాగే 2024- 25 కు ప్రతిపాదిత వార్షిక రుణ ప్రణాళిక అంశాలపై జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ జి.ఆంజనేయులు కలెక్టరుకు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... 2023-24 వార్షిక రుణ ప్రణాళికలో మార్చి 31 నాల్గవ త్రైమాసికం చివరినాటికి జిల్లాలో మొత్తంగా రూ.11,514 కోట్లు లక్ష్యం కాగా, రూ. 14,678 కోట్ల రుణాలు అందించి 127.46 శాతం ప్రగతి సాధించడంపై బ్యాంకర్లను కలెక్టర్ అభినందించారు. అదే స్ఫూర్తితో ఈ ఏడాది కూడా జిల్లా




మిగతా 2లో

# హిందూపురంలో విస్తృతంగా పర్యటించిన కలెక్టర్

**హిందూపురం టౌన్ (సూర్య వాస్తవం):** హిందూపురం పట్టణంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్గా బాధ్యతల స్వీకరించిన తర్వాత మొట్టమొదటిసారి పెనుగొండ సబ్ కలెక్టర్ విశ్వభరత్తో కలిసి కలెక్టర్ టీఎస్ చేతన్ హిందూపురం పట్టణానికి విచ్చేసి పలు సమస్యలు తెలుసుకు న్నారు, స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూకు సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేసి ప్రజలకు సకాలంలో సేవలందించాలని రెవెన్యూ అధికారులకు సూచించారు, జిల్లా అదనపు కోర్టు భవనం గదులు స్థిథిలావస్థకు చేరుకున్నాయని దీంతో ఇటు న్యాయవాదులు, అటు కక్ష దారులు ఇబ్బందులు పడుతున్నారని దీన్ని దృష్టిలో పెట్టుకొని పాత



మిగతా 2లో

# ఖరీఫ్ -24 సీజన్ కు సమయత్తం కావాలి



**సిద్దవటం సూర్య వాస్తవం:** ఖరీఫ్ -24 సీజన్ కు సమయత్తం కావాలని రైతు సేవ కేంద్రం సహాయకులకు మండల వ్యవసాయాధికారి రమేష్ రెడ్డి సూచించారు. సిద్దవటం మండలానికి చెందిన 10 రైతు సేవ కేంద్రం సహాయకులకు ఖరీఫ్-24 సీజన్ సమాయత్తంపై మండల వ్యవసాయ అధికారి కే రమేష్ రెడ్డి తో కలిసి స్థానిక సిద్ధవటం మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో శుక్రవారం శిక్షణ, సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి మాట్లాడుతూ రైతు సేవ కేంద్రం సహాయకులకు బయోమెట్రిక్ హాజరు తప్పని సరిగా వేయాలన్నారు. రైతు భరోసా కేంద్రం రిజిస్టర్స్ ను ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహిస్తూ, రైతులకు అందుబాటులో ఉండాలన్నారు. ప్రస్తుతం సాగులో ఉన్న పంటలపై చీడ పీడ లను గుర్తించి రైతులకు సస్య రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. వరి పంట సాగులో విత్తన శుద్ధి, ఉత్తమ యాజమాన్య పద్ధతులు రైతులకు తెలియజేయాలన్నారు. ప్రస్తుతం రైతు సేవ కేంద్రంలో చేస్తున్న పియం కిసాన్ 5 శాతం ఫిజికల్ వెరిఫికేషన్, మట్టి నమునల సేకరణ, మొదలైన పనులు చేయడం జరిగిందన్నారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో కలిసి పని చేసే రైతుల సంఖ్య మరియు పంటల విస్తీర్ణము పెంచాలన్నారు. క్షేత్ర స్థాయి సమస్యలను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో 10 మంది రైతు సేవా కేంద్రం సహాయకులు పాల్గొన్నారు.

# వ్యాధులు ప్రబలకుండా చర్యలు



**శాంతిపురం 12 సూర్య వాస్తవం:** రాష్ట్ర వ్యాప్తంగా డయేరియా, డెంగీ లాంటి విష జ్వరాలు ప్రబలుతున్నాయన్న నేపథ్యంలో మండల పరిధిలోని రాళ్ళబూదుగూరు సర్పంచ్ లక్ష్మి మురుగేష్ సీజనల్ వ్యాధుల నియంత్రణకు ముందస్తు చర్యలు చేపట్టారు.ఇందులో భాగంగా గ్రామాలలో ప్రత్యేక పారిశుద్ధ్య పనులను ఆ పంచాయతీ కార్యదర్శి వనిత ఆధ్వర్యంలో చేపట్టారు. ప్రస్తుతం మురుగునీటి కాలువల్లో జెసిబి సహాయంతో పూడికతీత పనులను చేపట్టారు. డయేరియా, మలేరియా కేసులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. ప్రజలు చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా చెత్త కుండీలలో వేయాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మి మురుగేష్, వార్డు సభ్యులు పూజ హారతి, పంచాయతీ కార్యదర్శి వనిత పలువురు పాల్గొన్నారు.

# శివాలయం కాంపౌండ్ వాల్‌ను ఢీకొన్న కారు



రైల్వే కోడూరు (సూర్య వాస్తవం) రైల్వేకోడూరు పట్టణం ప్రధాన రహదారి వద్ద ఉన్న శ్రీ భుజంగేశ్వర స్వామి దేవాలయం కాంపౌండ్ వాల్ ను అతివేగంగా రావడంతో డ్రైవర్ అదుపు తప్పి గోడకు తగలడంతో గోడ కుప్ప కూలిపోయింది.అక్కడ యథా విధిగా నిరంతరం తోపుడు బండి మీద చిరు వ్యాపారస్తులు పండ్లు పెట్టుకొని అమ్ముతుండగా ,ఉదయం కడప వైపు వెళుతున్న కారు శర వేగంతో శ్రీకృష్ణదేవరాయల విగ్రహంకు ఉన్న డివైడర్ను ఢీకొని శివాలయం వైపు వచ్చి శివాలయం కాంపౌండ్ వాల్ ను ఢీకొట్టింది.ఆ సమయంలో అక్కడ జనం లేకపోవడంతో ప్రాణ ప్రాయ పరిస్థితులు తప్పాయని స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.ఈ విషయం తెలుసుకున్న రైల్వే కోడూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి తనయుడు టీడీపీ యువనాయకుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకొని దేవస్థానం వారితో మాట్లాడి త్వరగానే గోడ కట్టే ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు భారీగా పాల్గొన్నారు.

# మద్యం మత్తులో ఇద్దరు వ్యక్తుల మధ్య ఘర్షణ

**నార్పల సూర్య వాస్తవం:**

మద్యం మత్తులో ఇద్దరు వ్యక్తుల మధ్య ఘర్షణ ఒకరికి తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన చికిత్స కోసం అనంతపురం సర్వజన వైద్యశాలకు తరలించారు.ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.శుక్రవారం మండలంలోని గూగూడు కుళ్లాయి స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామి దర్శనం కోసం వచ్చిన బెంగళూరుకు చెందిన నాగరాజు అనే వ్యక్తి తన స్నేహితుడు గా పరిచయమైన ధర్మవరంకి చెందిన శ్రీకాంత్ అనే వ్యక్తితో అతి తొందర లోనే పరిచయమేర్పడింది. ఇద్దరు వ్యక్తులు కలిసి గూగూడు కుళ్లాయి స్వామి దర్శనం కోసం వచ్చి వీరు మద్యం సేవించారు. ఇద్దరి మధ్య ఘర్షణ జరిగింది. ఈ ఘర్షణ లో బెంగళూరు కి చెందిన నాగరాజు కి రెండు చేతులకి, తలకు పెద్ద గాయాలయ్యాయి. నార్పల ఎస్సై రాజశేఖర్ రెడ్డి స్పందించి క్షతగాత్రుడిని 108 వాహనం ధ్వారా నార్పల ప్రభుత్వ వైద్యశాలకు పంపించారు.ఇక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం వైద్యుల సూచనల మేరకు మెరుగైన వైద్యంకోసం అనంతపురం సర్వజన వైద్యశాలకు తరలించారు. కుళ్లాయి స్వామి బ్రహ్మోత్సావాలు సందర్బంగా గూగూడు లోఉన్న 108 సిబ్బంది పైలెట్ చంద్ర శేఖర్ , ఈయంటి చంద్రమౌళి వెంటనే స్పందించి వైద్యశాలకు తరలించారు. నార్పల పోలీసులు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



# బ్యాంకర్లు వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యాలను అధిగమించాలి

**(మొదటి పేజీ తరువాయి)** ఆర్థిక ప్రగతికి విరివిగా రుణాలు ఇవ్వాలని కలెక్టర్ బ్యాంకర్లను కోరారు. గత సంవత్సరం ప్రాధాన్యత రంగంలో మనం సాధించిన ప్రగతి ఎంత, ఈ ఏడాది సాధించాల్సిన లక్ష్యం ఎంత అన్నది ముఖ్యం. ప్రభుత్వ ప్రాధాన్యత రంగాలకు అధిక ప్రాధాన్యతతో దాదాపు 40 శాతం మేర రుణాలు ఇవ్వాల్సి ఉంటుందని ఈ విషయాన్ని బ్యాంకర్లు తమ కిందిస్థాయి బ్రాంచ్ లకు కూడా తెలియజేసి రుణాలు అందించేందుకు కృషి చేయాలన్నారు. 2024 - 25 కు ప్రవేశపెట్టిన రూ. 13102కోట్ల వార్షిక రుణ ప్రణాళికలో... ప్రాధాన్యత రంగాలకు రూ.11338కోట్లు, ఇతర ప్రాధాన్యత రంగాలకు. 1764 కోట్లు ప్రతిపాదించడం జరిగిందన్నారు. ప్రాధాన్యత రంగాలు మరియు ప్రభుత్వ పథకాల రుణాల మంజూరులో బ్యాంకర్లు తమ లక్ష్యాలను తప్పనిసరిగా అధిగమించాలన్నారు. ఈ ఏడాది ప్రతిపాదిత వార్షిక రుణ ప్రణాళికలో వ్యవసాయ రుణాలు రూ.9586కోట్లు, వ్యవసాయ అనుబంధ కార్యకలాపాలకు రూ. 116 కోట్లు, వ్యవసాయ మౌలిక సదుపాయాలకు రూ 16 కోట్లు మొత్తంగా వ్యవసాయ రంగానికి రూ 9718 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. వ్యవసాయ ఆధారిత అన్నమయ్య జిల్లాలో వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి విరివిగా రుణాలు ఇవ్వాలన్నారు. జిల్లాలో పరిశ్రమల స్థాపనకు మరియు ప్రోత్సహించడం కొరకు సూక్ష్మ చిన్న మధ్య తరహా యూనిట్లు(%మీవీజు%) లకు రూ.1159 కోట్లు రుణాలు అందించాలని ప్రతిపాదించినట్లు పేర్కొన్నారు. అలాగే గృహ నిర్మాణాలకు రూటు 133 కోట్లు, విద్యా రుణాలు 58 కోట్లు, ఇతరత్రా రుణాలకు రూ.270 కోట్లు ప్రతిపాదించినట్లు తెలిపారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ జి.ఆంజనేయులు, ఎస్బిఐ ఆర్ఎం పి.మురళి నాయక్, నాబార్డ్ ఏజీఎం విజయ్ విహారి, దళిత ఇండస్ట్రియల్ అసోసియేషన్ సభ్యులు రాజశేఖర్, యూనియన్, సప్తగిరి బ్యాంక్ ఆర్ఎంలు, వివిధ బ్యాంకర్లు, జిల్లా అధికారులు, డిక్కీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# డిజిపి తిరుమలరావును కలిసిన టీడిపి నాయకులు



**అనంతపురం క్రైం (సూర్య వాస్తవం):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి ద్వారకా తిరుమలరావు ని మంగళగిరిలోని డీజీపీ ఆఫీస్ లో శుక్రవారం నాడు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, అర్బన్ బ్యాంకు చైర్మన్ జే.ఎల్ మురళీధర్, మాజీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ టిడిపి రాష్ట్ర కార్యదర్శి.రాయల్ మురళి , కాయగూరల శ్రీధర్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు

# హిందూపురంలో విస్తృతంగా పర్యటించిన కలెక్టర్

**(మొదటి పేజీ తరువాయి)** తాసిల్దార్ కార్యాలయం తాత్కాలిక కోర్టుగా అనుమతి ఇవ్వాలని బార్ అసోసియేషన్ సభ్యులు కలెక్టర్కు విన్నవించారు, వెంటనే సబ్ కలెక్టర్ తో కలిసి జిల్లా కలెక్టర్ కోర్ట్ భవనాన్ని క్షుణంగా పరిశీలించారు, అనంతరం స్థానిక జిల్లాస్థాయి ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించి అక్కడున్న డాక్టర్లను వైద్య సేవలు పట్ల అడిగి తెలుసుకున్నారు, రోజు ఓపిక ఎంత మంది వస్తున్నారు, ఎలాంటి జబ్బులకు వస్తున్నారు , రోగులు అడ్మిషన్లు ఏ స్థాయిలో ఉన్నాయి, ఆరోగ్యశ్రీ కింద ఎలాంటి జబ్బులకు శస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్నారని ఆర్ ఎం.ఓ డేవిడ్ రాజు, ఆరోగ్యశ్రీ సిబ్బందిని అడిగి తెలుసుకున్న జిల్లా కలెక్టర్,ఆసుపత్రిలో సమస్యలు ఏమైనా ఉంటే వాటి పరిష్కారానికి కృషి చేస్తామని ఆసుపత్రికి వచ్చే రోగులకు సరైన వైద్య సేవలు అందించాలని సూచించారు, త్వరలో అన్నా క్యాంటీన్ ప్రారంభించే గదులను పరిశీలించి ప్రజలకు ఎలాంటి ఆటంకం లేకుండా సక్రంగా అన్నా క్యాంటీన్ నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డికి సూచించారు, నూతన తాసిల్దార్ కార్యాలయ భవన నిర్మాణానికనిర్మాణానికి సంబంధించి బిల్లు, ప్రభుత్వ ఆసుపత్రి భోజన ఏజెన్సీకి బిల్లు మంజూరు చేయాలని కాంట్రాక్టర్ లు జిల్లా కలెక్టర్కు విన్నవించారు, వాటికి సంబంధించిన అన్ని వివరాలు తెలుసుకొని త్వరలో నిధులు మంజూరు చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు,ఈ సందర్భంగా కలెక్టర్ టిఎస్ చేతన్ విలేకరులతో మాట్లాడుతూ తాను కలెక్టర్ గాబాధ్యతలు చేపట్టిన తర్వాత హిందూపురం పట్టణానికి విచ్చేసి పలు సమస్యలు తెలుసుకోవడం జరిగిందని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు,రెవిన్యూ సమస్యలు మీ దృష్టికి ఏమైనా వచ్చాయని విలేకరులు అడగగా రొటీన్ గా రెవెన్యూ కు సంబంధించిన సమస్యలు వస్తుంటాయని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు,ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందే విధంగా తమ వంతు ప్రత్యేక దృష్టి కనపరుస్తామన్నారు, హిందూపూర్ డివిజన్లో నూతన ఇసుక పాయింట్ ఎప్పుడు ఏర్పాటు చేస్తారని విలేకరుల అడగగా ఉమ్మడి అనంతపూర్ జిల్లాలో 5 ప్రాంతాలలో ఇసుక రీచ్ లు ఏర్పాటు చేయడం జరిగిందని ఆ ప్రాంతాలలో నిబంధన మేరకు ఇసుక సరఫరా చేయడం జరుగుతుందన్నారు.

# ప్రభుత్వాస్పత్రి ప్రతిష్ట పెంచండి

**(మొదటి పేజీ తరువాయి)**ఆరా తీశారు. పాముకాటు, కుక్కకాటు మందు అందుబాటులో ఉందా లేదా అని ఉద్యోగులను విచారించారు. ప్రతి రోజు ఓపీకి ఎంత మంది రోగులు వస్తున్నారు, మధ్యాహ్నం 2 తరువాత అత్యవసర విభాగానికి ఎన్ని కేసులు వస్తున్నాయని ప్రశ్నించారు. సీసీ కెమెరాల ఓని తీరును అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రికి వచ్చే మహిళా రోగులు, వారి సంబంధికులతో పాటు నర్సింగ్ విద్యార్థినులతో కొందరు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు అసభ్యంగా ప్రవర్తిస్తున్నట్లు పత్రికలో కథనాలు రావడం, జెడ్పీ సమావేశంలో ప్రజా ప్రతినిధులు ప్రశ్నించిన నేపథ్యంలో యువ ఐఏఎస్ సీరియస్ అయ్యారు. ఇటువంటి చేష్టలతో పెద్దాస్పత్రి పరువు పోతుందని ఆయన హెచ్చరించారు. ఆస్పత్రిలో పని చేసే చిన్న ఉద్యోగి మొదలుకొని పై అధికారి వరకు ఒరతి4 ఒక్కరూ ఆస్పత్రి ప్రతిష్ట పెంచేలా బాధ్యతగా పని చేయాలని సూచించారు. డ్యూటీలు ఎగ్గొట్టి, అమ్మాయిలు, మహిళల వెంట పడే సిబ్బందిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆస్పత్రి అధికారులను ఆదేశించారు. అవసరమైతే కలెక్టర్ కు నివేదిక పంపి అటువంటి వారిని ఉద్యోగం నుంచి తొలగించాలని కూడా స్పష్టం చేశారు.

# ఐదు రోజులైనా దొరకని వాసంతి మృతదేహం ఆచూకీ?

**(మొదటి పేజీ తరువాయి)**కనుక్కోలేక పోయారని వాసంతి తల్లి దండ్రులు పోలీసులపై అసహనం వ్యక్తం చేశారు. తమకు న్యాయం జరిగేంత వరకు రోడ్డుపై ధర్నా విర మించే లేదని వాసంతి తల్లిదండ్రులు చెబుతు న్నారు.మూడు రోజులుగా స్థానిక మత్స్యకారులు వలలతో గాలిస్తున్నారు. మరోవైపు గజఈతగాళ్లను రప్పించి గాలింపు చేపట్టారు. ఇప్పటి వరకు వాసంతి బాలిక ఆచూకీ లభ్యం కాలేదు. దీంతో పోలీసులు నిందితులను గట్టిగా ప్రశ్నించడంతో పంపుహౌస్ సమీపంలోనే పడేసినట్లు చెప్పడంతో ఆ ప్రాంతంలో ఈరోజు గాలింపు చర్యలు చేపట్టారు..నలుగురు బాలురు కలిసి బాలికను తీసుకెళ్లినట్లు గ్రామస్థులు చెబుతున్నారు. పోలీసులు ముగ్గురిని మాత్రమే అదుపులోకి తీసుకున్నారు. మరో బాలుడు లైంగిక దాడికి పాల్పడలేదని మిగతా ముగ్గురు నిందితులు పోలీసుల విచారణలో చెప్పినట్లు సమాచారం...

# గూగూడు కుళ్లాయ స్వామికి బంగారు ఆభరణం వితరణ -రాయదుర్గం భక్తుడు

**నార్పల సూర్య వాస్తవం:** మతసామరస్యానికి ప్రతికైనా గూగూడులో భక్తుల కోరికలు తీర్చే కొండంత దేవునికి ఒక భక్తుడు తనవంతుగా బంగారు ఆభరణాన్ని వితరణ చేసి తన భక్తి చాటుకున్నాడు. బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం స్వామివారి ఐదవ సరిగేత్తు సందర్భంగా రాయదుర్గానికి చెందినటువంటి ఒక భక్తుడు స్వామివారికి మూడు తులాల బంగారు ఆభరణాన్ని వితరణ చేశారు. ఉద్యోగాల కోసము, పిల్లల సంతానం కోసము ,ఆరోగ్యల కోసము రకరకాలుగా కోర్కెలు నెరవేరిన భక్తులు కానుకల సమర్పించడం ఆనవాయితీ. అవి వెండి బంగారు ఆభరణాల రూపంలో ఉంటాయి. గత పదిహేను సంవత్సరాల క్రితం(2009) జంగం రెడ్డి పేటకు చెందినటువంటి జీసి రామన్న కుటుంబ సభ్యులు రామానాయుడు 20 తులాల బంగారు వడ్డానం సమర్పించారు. దాదాపుగా అప్పట్లో దీని విలువ నాలుగున్నర లక్షల గా అంచనా వేశారు. ప్రస్తుతం రాయదుర్గానికి చెందినటువంటి భక్తుడుకూడా మూడు తులాల బంగారు ఆభరణము సమర్పించారు. దీని అంచనా కూడా దాదాపుగా 2.40 లక్షలు గా అంచనా . స్వామిని దర్శించుకుని ఆలయ కార్యనిర్వాహణాధికారిని శోభ ,ఆలయ అర్చకులు హుస్సేనప్ప షాకీర్ ,ఈషా సమక్షంలో అందజేశారు.



# మొక్కల పెంపకంతోనే స్వచ్ఛమైన వాతావరణం

## -శెట్టూరు కస్తూర్బా ప్రిన్సిపల్ లలిత



**అనంతపురం సూర్య వాస్తవం:** విరివిగా మొక్కలు పెంచడంతో పాటు చెట్లను సంరక్షించినప్పుడే స్వచ్ఛమైన వాతావరణం లభిస్తుందని శెట్టూరులోని కస్తూర్బాగాంధీ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ లలిత అన్నారు. అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పిలుపు మేరకు కస్తూర్బా పాఠశాల మైదానంలో శుక్రవారం ఆమె తమ సిబ్బంది, విద్యార్థినులతో కలసి మొక్కలు నాటారు. ఈ సందర్బంగా లలిత మాట్లాడుతూ జనాభా పెరుగుదలతో పాటు వాతావరణ కాలుష్యం విపరీతంగా పెరిగిపోతోందని తెలిపారు. దీంతో మానవులు అనేక రకాల శ్వాసకోశ సంబంధమైన వ్యాధులబారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వాతావరణ కాలుష్యం బారిన పడి, స్వచ్ఛమైన వాయువు అందక అనేక మంది అకాల మృత్యువాతపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్వచ్ఛమైన ఆక్సిజన్ ఇచ్చే చెట్లను నరికి వేస్తుండడంతో.. ఆస్పత్రుల్లో ఆక్సిజన్ కొనే దౌర్భాగ్య పరిస్థితి తలెత్తిందని ఆమె అన్నారు. సంపన్న వర్గాల వారైతే ఆక్సిజన్ కొనగలరని, అదే సామాన్య, మధ్య తరగతి వర్గాల ప్రజల పరిస్థితి ఏం కావాలని ప్రశ్నించారు. ప్రతి ఒక్కరూ ఒక మొక్క చొప్పున నాటి సంరక్షించినప్పుడే అందరూ ఆరోగ్యంగా ఉండగలరని లలిత అన్నారు. అనంతరం ఆమె వివిధ రకాల మొక్కలు నాటి, నీళ్లు పోశారు. కార్యక్రమంలో పీఈటీ రామాంజినమ్మ, సీ.ఆర్.టీలు పవన కుమారి, నాగమణి, శాలిని, విద్యార్థినులు పాల్గొన్నారు.

# ఆషాడ మాసోత్సవాలు



**పామిడి, సూర్య వాస్తవం:** పట్టణంలో ఉన్నటు వంటి.వాసవి అమ్మవారి ఆలయము నందు.శుక్రవారం.ఆషాఢమాసం తొలి శుక్రవారం సందర్భంగా స్థానిక కన్యకాపరమేశ్వరీ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు.అభిషేక అలంకరణ అనంతరం వాసవి మాతృమండలి ఆధ్వర్యంలో వాసవి సహస్ర నామ పూజ సుగంధ జాజి, మల్లె పూలతో మహిళలు చేసారు. లలిత అష్టోత్తర శత నామావళి కుంకుమ అర్చన చేశారు. అనంతరం నివేదన మహామంగళ హారతి గావించి తీర్థ ప్రసాదాలు భక్తులకు. అందించారు. కార్యక్రమంలో కె. రాజేశ్వరీ, వసంత, అనుపమ, కవిత, మాధవి, లత. భక్తాదులు తదితరులు.పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పెద్ద దర్గాలో అనకాపల్లి ఎంపీ ప్రత్యేక ప్రార్ధనలు



**కడప బ్యూరో సూర్య వాస్తవం:** అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ నాయుడు కడప పెద్ద దర్గాలో శుక్రవారం ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ సందర్బంగా బీజేపీ అనకాపల్లి ఎంపీ గా అఖండ మెజార్టీతో గెలిచిన మొట్ట మొదటిసారిగా కడపకు విచ్చేసిన ఆయన్ను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు అమీర్ బాబు ఘనంగా సన్మానించి ప్రత్యేక పూజలు చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కడప తెలుగు యువత నగర మాజీ అధ్యక్షులు మేకల వెంకటేష్ యాదవ్, కడప నగర ప్రధాన కార్యదర్శి జల తోటి జయకుమార్, రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి నాసర్ అలీ, కడప నగర మైనార్టీ మాజీ అధ్యక్షులు ఇమ్రాన్, మృత్యుంజయ కుంట నూర్ భాషా, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకు మాత్రమే ఇంటిస్థలాలు కేటాయించండి

**నార్పల సూర్య వాస్తవం:**అనంతపురం రోడ్డులోని ప్రభుత్వ లేఅవుట్ లో ఇంటి స్థలాల కేటాయింపు లో అర్హులకు అవకాశం కల్పించాలని మండల టిడిపి నాయకులు ఆకుల అనిల్,తేజ,ఆలమూరు ప్రసాద్ ఎంపిడిఓ రాముడికి వినతి పత్రం అందజేశారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ ను కలసిగత ప్రభుత్వంలో ఇంటిస్థలాల కేటాయింపుల్లో అర్హులకు బదులుగా అనర్హులకు పెద్దపీట వేశారనీ రెవెన్యూ,అభివృద్ధి అధికారులు పరిశీలించి అర్హులకు న్యాయం చేయాలన్నారు.దీనిపైన ఎమ్మెల్యే బండారు శ్రావణి ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు.



# ప్రజా సమస్యలను పరిస్కారిస్తాను : రాజంపేట నియోజకవర్గం అసెంబ్లీ సుగవాసి సుబ్రహ్మణ్యం

**ఒంటిమిట్ట సూర్య వాస్తవం:** ఒంటిమిట్ట మండల పర్యటన కు విచ్చేసిన రాజంపేట నియోజకవర్గం అసెంబ్లీ ఇంచార్జ్ సుగవాసి బాలసుబ్రమణ్యం కి ఘన స్వాగతం పలికిన ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పర్యటనలు భాగంగా సాలాబాద్ గ్రామపంచాయతీలో కార్యకర్తల ఆత్మీయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో కార్యకర్తలు వారి వారి విషయాలను తెలియజేయడం జరిగింది. వాటికి సుగవాసి బాల సుబ్రహ్మణ్యం సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని చెప్పడం జరిగింది. అలాగే నడింపల్లి గ్రామపంచాయతీలో కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. కార్యకర్తలు నీటి కొరతలు కొన్ని సమస్యలు వివరించడం జరిగింది. వాటికి త్వరలోనే మాట్లాడి పరిష్కారం చేస్తానని చెప్పడం జరిగింది. అలాగే పర్యటనలో భాగంగా చింతరాజు పల్లి గ్రామంలో వెలసినటువంటి శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దర్శించుకున్న సుగవాసి బాలసుబ్రమణ్యం గకి ఘన స్వాగతం పలికిన వేద పండితులు. పూజా కార్యక్రమం అనంతరం చింతరాజు పల్లె సర్పంచ్ ప్రతినిధి బొడ్డే వెంకటరమణ ఏర్పాటు చేసినటువంటి విందు కార్యక్రమంలో



పాల్గొని.విందు చేయడం జరిగింది. అనంతరం మారయ్య గారి పల్లి పంచాయతీలో కార్యకర్తల సమావేశం కార్యకర్తలు కొన్ని సమస్యలు తెలియజేయడం జరిగింది. వాటికి సుగవాసి బాలసుబ్రమణ్యం సానుకూలంగా స్పందించి తగిన చర్యలు త్వరలోనే తీసుకుంటామని చెప్పడం జరిగింది. కార్యక్రమంలో ఒంటిమిట్ట మండలం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొనడం జరిగింది.

# ఫీల్డ్ అసిస్టెంట్‌ను తొలగించొద్దంటూ ఎంపీడీవో, ఏపీవోకు ఫిర్యాదులు



**రైల్వే కోడూరు (సూర్య వాస్తవం)**రైల్వే కోడూరు మండలంలోని శెట్టి గుంట కొత్తపల్లి గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ జ్యోతిని మార్చవద్దంటూ గ్రామానికి చెందిన శుక్రవారం నూరు మంది మహిళలు స్థానిక ఎంపీడీవో, ఏపీవో కు వినతి పత్రాలను అందజేశారు. గత రెండు సంవత్సరాలుగా జ్యోతి ఉపాధి హామీ పనుల్లో కొత్తగా పనిచేసేదని ప్రస్తుతం ప్రభుత్వం మారిన వెంటనే జ్యోతిని తీసివేసి మణెమ్మ ను ఫీల్డ్ అసిస్టెంట్ గా వేయడం దారుణమని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. ముఖ్యంగా కొత్తగా చేరిన మణెమ్మ కూలీల పట్ల అసభ్యంగా మాట్లాడుతూ దుర్భాషలాట్లాడతాదని మహిళలు ఫిర్యాదు చేశారు. గత రెండు సంవత్సరాలుగా పనిచేస్తున్న జ్యోతి ప్రతిఒక్కరి పట్ల గౌరవంగా ఉండేదని కేవలం ప్రభుత్వం మారిందని కక్ష సాధింపుతో గ్రామంలో కొంతమంది అధికార పార్టీకి చెందిన నాయకులు మణిమ్మను ఫీల్డ్ అసిస్టెంట్ గా వేయడం దారుణమని, గతంలో ఉన్న ప్రభుత్వం ఇటువంటి వాటిల్లో ఎప్పుడు లేదని మహిళలు ఎంపీడీవో , ఏపీవో లతో చర్చించారు. ఏదిఏమైనాప్పటికీ జ్యోతిని ఫీల్డ్ అసిస్టెంట్ గా కొనసాగించాలని, లేని పక్షంలో నిరసనలకు ప్రజా సంఘాలతో దిగుతామన్నారు.

# ప్రభుత్వ పాఠ శాలల్లో విద్యార్థులకు అన్ని మౌలిక వసతులు

**రాజంపేట రూరల్ సూర్య వాస్తవం :** బడిఈడు పిల్లలంతా బడిలోనే ఉండాలని, ప్రభుత్వ పాఠ శాలల్లో విద్యార్థులకు అన్ని మౌలిక వసతులు అందుబాటులో ఉన్నాయని రాజంపేట మండలం కొత్త బోయినపల్లి ఎస్‌జెఎస్ఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు భారతి తెలిపారు. శుక్రవారం కొత్త బోయినపల్లి గ్రామంలో విద్య ప్రదేశం కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల ఇళ్లకు వెళ్లి పాఠశాల,విద్య ఆవశ్యకతపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.పిల్లలను పాఠశాలలకు పంపించాలని సూచించారు.ఉచిత విద్యతో పాటుగా పూర్తిస్థాయి శిక్షణ పొందిన ఉపాధ్యాయులు అందు బాటులో ఉన్నారన్నారు. ఈ సందర్భంగా విద్యా ప్రవేశం పోస్టర్ వెలిగించారు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు టి.యం.డి. షఫీ, యస్. శారదా,డి. శ్రీలత,పి.శివయ్య, పి.జనార్దన్, దండుసుబ్బారెడ్డి, కె.వి.రమణనాయుడు, యస్.వి. రామ రాజు, యన్. అమరావతి, ఏ. శివ ప్రసాద్, యస్. ప్రభాకర్ రావు, మజ్జారి చెన్న కేశవులు, పి.యల్.యన్.వి. ప్రసాద్ రావు,పి.డి.యం.ఈశ్వర్ నాయక్, పి.విజయ బాస్కర్, యం.రెడ్డి బాబు, బి. శేషగిరి,దార్ల శ్రీనివాసులు ఆచారి తదితరులు పాల్గొన్నారు.



# ట్రిపుల్ ఐటీకి ఎంపికైన గౌతమ్ స్కూల్ విద్యార్థిని



**గాలివీడు సూర్య న్యూస్:** గౌతమ్ పాఠశాల విద్యార్థిని జి.మౌనిక శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు పాఠశాల యాజమాన్యం సైజు థామస్, షింటో ఇమ్మనుయల్ తెలిపారు .2023-24 సంవత్సరం జరిగిన పదవతరగతి ఫలితాల్లో మౌనిక 600 మార్కులకు గాను 592 మార్కులు సాధించిన మండలంలో ప్రధమస్థానంలో నిలిచింది. అంతేగాక ఇటీవల విడుదలైన ట్రిపుల్ ఫలితాల్లో శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీకి ఎంపికవ్వడం పట్ల పాఠశాల ఉపాధ్యాయ బృందం,తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థిని అభినందించారు.

# అన్నమాచార్య కళాశాలలో అంతర్జాతీయ మాలాల దినోత్సవం

రాజంపేట సూర్య వాస్తవం : అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల, రాజంపేట నందు శుక్రవారం అంతర్జాతీయ మాలాల దినోత్సవ వేడుకలు టచ్ స్టోన్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కళాశాలలోని అన్ని తరగతుల విద్యార్థులకు బాలిక విద్యలో సమస్యలు, వాటి పరిష్కారాలు అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో పి సుజిత మొదటి బహుమతి సాధించగా, కె షకీబ్ అహ్మద్ ద్వితీయ బహుమతి, ఏ స్నేహలతా రెడ్డి తృతీయ బహుమతిని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.ఎం.వి నారాయణలు ప్రతిభచాటిన విజేతలను అభినందించి సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో బాలురతో సమానంగా బాలికలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, మలాల బాలికల విద్యకోసం ఎంతో కృషి చేశారని కొనియాడారు. బాలికలు ప్రతి ఒక్కరూ విద్యతోపాటు క్రీడల్లో కూడా రాణించి దేశానికి మరింత పేరు ప్రఖ్యాతలు తేవాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎండ్ఎస్ విభాగాధిపతి డాక్టర్ బి బాలనాగేంద్ర ప్రసాద్, టచ్ స్టోన్ కో-ఆర్డినేటర్ పి విజయ్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్యలో వేడుకగా బి ఎస్ రావు వర్ధంతి వేడుకలు



**రాజంపేట సూర్య వాస్తవం :** రాజంపేట పట్టణ కేంద్రంలోని ఆర్ఎస్ రోడ్డు లో ఉన్నటువంటి శ్రీ చైతన్య పాఠశాలలో శుక్రవారం ఏజీఎం రమణయ్య ఆదేశాల మేరకు ప్రిన్సిపాల్ ఆకేపాటీ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల అధినేత బిఎస్ రావు మొదటి వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ భావితరాల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని శ్రీ చైతన్య విద్యాసంస్థను స్థాపించి నేడు విద్యారంగంలో అగ్రగామిగా నిలిపారన్నారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలో ఉన్నటువంటి విద్యార్థులు ఎంతోమంది శ్రీ చైతన్యలో విద్యను అభ్యసించి ఉన్నతమైన స్థాయికి ఎదిగారన్నారు. వారి ఆశయాలను, ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తులో ముందుకు సాగుతామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ అనూష, డీన్ వెంకటసుబ్బయ్య, సి బ్యాచ్ ఇన్చార్జి శ్రీనివాసులు, ప్రైమరీ ఇన్చార్జి కస్తూరి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# కీటక జనిత వ్యాధుల నియంత్రణ పై అవగాహన



**పోరుమామిళ్ల సూర్య వాస్తవం :**పోరుమామిళ్ల మండల కార్యాలయములో,మండల స్పెషల్ ఆఫీసర్ చంద్రశేఖర్ అధ్యక్షతన ఎమ్మార్వో శిరీష, ఎంపీడీఓ వరప్రసాద్, మండల అధ్యక్షులు,సి. బాషా , జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, అన్ని స్కూల్స్ ప్రధానోపాధ్యాయులకు ఆర్డబ్ల్యూఎస్, వాటర్ సప్లై ఏఈఅన్ని శాఖల అధికారులకు ముఖ్యంగా వైద్య సిబ్బంది కి మార్గదర్శకాలు జారీ చేశారు. స్థానిక వైద్యులు, డాక్టర్ ఎలీషా ప్రభాకర్, డాక్టర్ శ్రీ విద్య, డాక్టర్ కరిష్మా,ఆధ్వర్యం లో కీటక జనిత వ్యాదులు, మరియూ ముఖ్యంగా సీసనల్ వ్యాదులు, డై యేరియా, నీళ్ల విరోచనాలు, బంక విరోచనాలు, రాకుండా, అనగా, మంచి నీరు కాచి చల్లార్చి వడబోసి తాగాలని, తాగు నీరు చాలా జాగ్రత్త వహించి త్రాగాలని ముఖ్యంగా, పొలము పనులకు పోవువారు పొలములో వుండే నీరు త్రాగవద్దని, పుట్టిన బిడ్డ నుంచి 17 సంవత్సరాల పిల్లల పట్ల చాలా జాగ్రత్త వహించాలని, ఎవ్వరికిఅయినా వాంతులు బేదులు (మోషన్స్) అయిన వెంటనే ప్రాధమిక ఆరోగ్య కేంద్రం టేకురుపేటకు గానీ,సామాజిక ఆరోగ్య కేంద్రము పోరుమామిళ్లకుగాని వచ్చి ట్రీట్మెంట్ తీసుకోవాలని, ఎవ్వరు నిర్లక్షము చేయవద్దని వైద్యాధి కారులు ప్రజలకు తెలియచేయాలని ఎవ్వరు కూడా ఎటువంటి జబ్బుతో కూడా మరణించకూడదు అని తెలియ చేశారు,దోమల ద్వారా వచ్చు జ్వరాలు రాకుండా ముందు జాగ్రత్త చర్యగా మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, మెదడు వాపు జ్వరం, మొదలగు వ్యాధులు రాకుండా,జాతీయ కీటక జనిత వ్యాధులు పట్ల అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది,ఈ సందర్బంగా సిబ్బంది అందరిచే మలేరియా మాసోత్సవాలు నిర్వహించడం జరిగినది, జాతీయ కీటక జనిత వ్యాధులపై వైద్య సిబ్బంది కి ఆశాకార్యకర్తలకు మరియూ గ్రామ ప్రజలకు స్కూల్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని టి. నరసింహా రెడ్డి,మలేరియా సబ్ యూనిట్ అధికారి, నిర్వహించడం జరిగింది ,వ్యక్తి గత పరిశు భ్రత, పరిసరాల పరిశుభ్రత, దోమలార్వా నియంత్రణ, మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా , మెదడువాపు, పచ్చ జ్వరము మొదలగు జబ్బుల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.

## ముస్లింలు నాయకత్వం వైపు అడుగులు సాగించాలి

### -తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి



**రైల్వే కోడూరు( సూర్య వాస్తవం)** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి సయ్యద్ మెహతాజ్ బేగం రైల్వే కోడూరులో ప్రత్యేకంగా విలేకరులతో మాట్లాడుతూ ముస్లింలు నాయకత్వం వైపు అడుగులు వేయాలని తద్వారా ముస్లింలకు రావాల్సిన హక్కులను సాధించగలిగే స్తోమత అర్హత, ధమాషా ప్రకారం చట్టసభల్లో వెళ్లడానికి దారులు ఏర్పడతాయని ఆమె పేర్కొన్నారు. మరి ముఖ్యంగా సచ్చర్, శ్రీకృష్ణ, రంగనాథ్ మిశ్రా కమిటీలు వెలువరించిన సూచనలును తీసుకొని ముస్లిం సమాజం ముందుకు అడుగు వేయాలని తద్వారా చదువుపరంగా, రాజకీయంగా, ఆర్థికంగా సామాజికంగా ముస్లిం సమాజం అభివృద్ధి చెందుతుందని ఆమె అన్నారు. దేశంలో అణగారిన వర్గాల కంటే కూడా ముస్లిం సమాజం వెనుకబడి ఉన్నదని మరీ ముఖ్యంగా చదువు పరంగా ముస్లిం యువత వెనకబడి ఉన్నారని ఆమె తెలియజేశారు. ముస్లింలలో నాయకత్వ లోపం చదువు పరంగా అధిగమించవచ్చని ఆమె అన్నారు. ప్రతి ముస్లిం చదువుకుంటే మిగతా రాజకీయ ఆర్థిక సామాజిక ఎదుగుదల వాటంతట అవే వస్తాయని ఆమె అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 90 లక్షల పైచిలుకు నాలుగు జిల్లాలు 32 నియోజకవర్గాల్లో ముస్లింల ప్రాబల్యం ఎక్కువగా ఉందని ఆమె తెలియజేశారు. మరి ముఖ్యంగా కొన్ని కట్టుబాట్ల వల్ల ముస్లిం సమాజం వెనుకబడిందని ఇప్పుడు ఇప్పుడే ఆ కట్టుబాట్లు నుంచి బయటికి వచ్చి నాయకత్వం వైపు అడుగులు పడుతున్నాయని ఆమె అన్నారు. ఇస్లాం మతానికి సంబంధించి ఎవరైనా చులకనగా మాట్లాడితే హేలన చేస్తే గళం విప్పే ముస్లింలు హక్కుల విషయానికి దగ్గర వస్తే నోళ్లు మూగబోతున్నాయని ఆమె అన్నారు. ముఖ్యంగా ముస్లింలలో మహిళలు నెట్టుకు రావడం చాలా కష్టమని ఎప్పుడైతే ముస్లిం మహిళలు చదువు పరంగా రాజకీయంగా రాణిస్తారో ఆనాడే ముస్లిం సమాజం సగం అభివృద్ధి చెందినట్లు అని ఆమె విలేకరులతో తెలిపారు.

## ఈస్ట్ ఇండియా కంపెనీ అధికారులు, కంపెనీ సైనిక బలగాలలో భయోత్పాతం సృష్టించిన యోధుడు కర్నూల్ నవాబు గులాం రసూల్ ఖాన్ (-1840)

### -ఈరోజు నవాబు గులాం రసూల్ ఖాన్ అమరుడయిన రోజు ప్రత్యేక కథనం



**కడప బ్యూరో సూర్య వాస్తవం:** స్వంత గడ్డ విరీద, స్వజనం మీద పరాయి పాలకుల పెత్తనాన్ని సహించలేక విజృంభించి ఈస్ట్ ఇండియా కంపెనీ అధికారులు, కంపెనీ సైనిక బలగాలలో భయోత్పాతం సృష్టించిన యోధుడు గులాం రసూల్ ఖాన్ కర్నూలు నవాబ్‌గా 1823లో రాజ్యాధికారాన్ని చేపట్టారు. కర్నూలు నవాబ్‌గా ఆయన పాలన సాగించడం ఇష్టంలేని రసూల్ ఖాన్ దాయాదులు పలు కుట్రలకు పాల్పడ్డారు. చిన్నతనం నుండి పరాయి పాలకుల అధికారాన్ని ఖాతరు చేయని గులాం రసూల్ ఖాన్ ఆంగ్లేయల నీడ కూడా తన సంస్థానం మీద పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. ఆంగ్లేయులతో ఎప్పటికైనా పోరు తప్పదని భావించి అందుకు అన్నివిధాల సిద్ధం కాసాగారు. ఆ క్రమంలో నిజాం రాకుమారుడు గోహర్ అలీ ఖాన్ (ముబారిజ్జౌలా)తో చేతులు కలిపి ఆంగ్లేయుల మీద పోరాటానికి కర్నూలు కోటను ఆయుధాగారంగా మార్చారు. రసూల్ ఖాన్ దాయాదులు కారణంగా ఆయన రహస్య ప్రయత్నాల సమాచారం, 1839 అగస్టు 23న బ్రిటిష్ రెసిడెంటు జనరల్ ఫ్రేజర్‌కు తెలిసింది. ఆ విషయమ్మై ఆగమేఘాల మీద విచారణ జరిపిన ఆంగ్లేయాధికారి ఎడ్వర్డ్ ఆర్మ్‌స్ట్రాంగ్ బ్రిటిష్ రెసిడెంటు జనరల్ ఫ్రేజర్‌కు లేఖ రాశాడు. ఆ లేఖలో 'కర్నూలు నవాబు యొక్క ఆయుధ సంపత్తి, యుద్ధానికై అతడు చేసిన సన్నాహాలు, ప్రోగుచేసిన మందుగుండు సామగ్రి వర్ణనాతీతం. నవాబ్ భవనంలోని తోటలు, చివరకు అంత:పురం కూడా ఆయుధాలు మందుగుండు సామగ్రి తయారు చేసే కర్మాగారాలుగా మార్చబడ్డవి' అంటూ గులాం రసూల్ ఖాన్ ప్రయత్నాలను వివరించాడు. ఆ సమాచారంతో ఖంగుతిన్న బ్రిటిష్ రెసిడెంటు ఫ్రేజర్ ఆఘమేఘాల మీద బళ్ళారి సైనిక స్థావరంలోని సైన్యాధికారి కల్నల్ ఎ.బి.డైస్ (%జశీశ్రీశీఅవశ్రీ ూాదీ ఱఎఎవ%) ను రప్పించాడు. నవాబ్ గులాం రసూల్ ఖాన్‌ను నిర్బంధించమని ఆజ్ఞలు జారీచేసి కర్నూలు కోట ముట్టడికి పంపాడు. 1839 అక్టోబరు 12న ఆంగ్లసైన్యాలు కర్నూలు కోటను అన్ని వైపుల నుండి ముట్టడించాయి. 1839 అక్టోబర్ 18 వరకు ఆంగ్లసైన్యాల గుంపుతో తలపడిన నవాబ్ గులాం రసూల్‌ను కర్నూలు సమీపాన గల జోహరాపురం వద్ద శత్రుసైన్యాలు నిర్బంధించి, తిరుచునాపల్లి కేంద్ర కారాగారానికి తరలించి బంధించారు. ఆతరువాత 1840 జూలై 12న నవాబు వ్యక్తిగత సేవకుడ్ని లోబర్చుకుని ఆతని ద్వారా ఆయనకు ఆంగ్లేయులు విషాహారం ఇప్పించారు. ఆ విషాహారంతో గులాం రసూల్ ఖాన్ కన్నుమూయగా ఆ హత్యానేరాన్ని ఆయన సేవకుడి విరీద మోపి అతనికి మరణశిక్ష విధించారు. గులాం రసూల్ ఖాన్ ను అంతం చేయడానికి తామల్లిన కుట్ర సమాచారాన్ని సమాధి చేయడానికి ఈస్ట్ ఇండియా కంపెనీ పాలకులు ప్రయత్నించారు. ఆంగ్లేయాధికారులు ఎంత వ్యూహాత్మకంగా జాగ్రత్తపడినా ఆ కుట్రను కాలగమనంలో చరిత్ర బహిర్గతం చేసింది. భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో చిరస్మరణీయమ్మైన ఖ్యాతిని గడించిన నవాబ్ గులాం రసూల్ ఖాన్‌ను స్తుతిస్తూ రాయలసీమ ప్రాంతంలో కర్నూలు నవాబు చారిత్రక వీరగాథను 'కందనవోలు నవాబు కథ'గా ఈనాటికి జానపదులు, ప్రజలు పాటలు పాడుకుంటున్నారు.

## హెల్మెట్ ధరించండి ప్రమాదాలను నివారించండి

**కడప సూర్య వాస్తవం:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ అమరావతి వారి సూచనల మేరకు, గౌరవ శ్రీమతి జి. శ్రీదేవి, అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారి ఆదేశానుసారంగా కె ప్రత్యూష కుమారి, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి ఇంచార్జ్ సెక్రటరీ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారి సూచనల మేరకు ట్రైనీ న్యాయమూర్తులు శ్రీ ఎం. చంద్రశేఖర్ రెడ్డి మరియు కంది సురేంద్రారెడ్డి "ద్విచక్ర వాహనాలు మరియు పిలియన్ డ్రైవర్ల వినియోగదారులు రక్షిత తలపాగా (హెల్మెట్) ఉపయోగించడంపై గౌరవనీయులైన హైకోర్టు డబ్ల్యూపి. పిల్ నంబర్:116/2024లో ఆదేశాలు జారీ మొదలగు అంశాల అవగాహన కొరకు రోడ్ షో/ర్యాలీ రిమ్స్ పోలీస్ స్టేషన్ నుండి వైయస్సార్ సర్కిల్ వరకు జరిగినది. ఈ ర్యాలీలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రిమ్స్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కే రామచంద్ర, సబ్ సబ్ ఇన్స్పెక్టర్ నారాయణ, అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ యోగ, కోర్టు కానిస్టేబుల్ రామయ్య, ఇతర కానిస్టేబుళ్లు, పార లీగల్ వాలంటరీలు, కోర్టు సిబ్బంది మరియు ప్రజలు పాల్గొన్నారు.




## వ్యవసాయ ట్రాన్‌ఫార్మర్ల సమస్యను పరిష్కరించండి : ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు

**అనంతపురం టౌన్ (సూర్య వాస్తవం):** గత వైసిపి ప్రభుత్వం హయాంలో మడక సిర నియోజకవర్గం లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అప్పటి పాలకులు పట్టించుకోలేదు. ఎమ్మెల్యేగా పదవీ బాధ్యతలు స్వీకరించిన ఎమ్మెస్ రాజు మడకశిర నియోజకవర్గం రైతాంగానికి అండగా నిలుస్తున్నారు. శుక్రవారం అనంతపురంలో విద్యుత్ శాఖ ఎస్సీ సురేంద్రను కలిసి మడకశిర నియోజకవర్గ వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 412 అగ్రికల్చర్ ట్రాన్స్ఫార్మర్లను, 1000 అగ్రికల్చర్ సర్వీసులను వెంటనే మంజూరు చేయాలని కోరారు. ఎందుకు ఎస్సీ సురేంద్ర సానుకూలంగా స్పందించారు. రైతాంగ సమస్యల పట్ల ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని మడకశిర నియోజకవర్గ రైతులు ఆయనను అభినందించారు.



Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
శనివారం
13 జూలై 2024

# కౌలు కార్డుల కు దరఖాస్తు చేసుకోండి



**ఖాజీపేట సూర్య వాస్తవం:** 2024 సంవత్సరానికి సంబంధించి కౌలు కార్డులు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని ఖాజీపేట మండల తహసిల్దార్ ఒక ప్రకటనలో తెలియజేశారు అనంతరం వారు మాట్లాడుతూ రైతులు వారి పొలానికి సంబంధించి విత్తనములు ఎరువులు పంట బీమా పంట నష్టం కొరకు కౌలు కార్డు అవసరమని కావున కౌలు రైతులు దరఖాస్తు చేసుకొని ప్రభుత్వ పథకాలు పొందాలన్నారు భూ యజమాని ఆధార్ కార్డు భూమి పాస్ పుస్తకం కౌలు రైతు ఆధార్ కార్డు బ్యాంకు పాస్ పుస్తకం జిరాక్స్ తో పాటు పది రూపాయల రెవిన్యూ స్టాంపు పైన 11 నెలలకు భూ యజమానితో ఒప్పంద అగ్రిమెంటు వెంట తెచ్చుకోవాలన్నారు గ్రామ సచివాలయం వీఆర్వో ద్వారా కౌలు కార్డు పొందాలని రైతులకు సూచించారు పాత కార్డులు రెన్యువల్ చేసుకోవచ్చన్నారు గ్రామ రైతు సేవ కేంద్రంలో ఉండే గ్రామ వ్యవసాయ సహాయకులకు ఒక కాపీ అందజేయాలని సూచించారు

# ఎంపీ సీఎం రమేష్ నాయుడుని కలిసిన బిజెపి ప్రొద్దుటూరు నేతలు



**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** ఎంపీగా విజయం సాధించిన తర్వాత మొదటిసారిగా కడప జిల్లాకు విచ్చేసిన బిజెపి కూటమి ఎంపీ సీఎం రమేష్ నాయుడుకి శుక్రవారం ప్రొద్దుటూరు అసెంబ్లీ కన్వీనర్ గొర్రె శ్రీనివాసులు, పార్టీ నేతలు కడప ఎయిర్పోర్ట్ లో ఘన స్వాగతం పలికారు. కడప విమానాశ్రయంలో ఎంపీని కలిసిన శ్రీనివాసులు, అసెంబ్లీ నియోజవర్గం చెందిన బిజెపి నేతలు పి సుబ్రహ్మణ్యం రూరల్ మండల అధ్యక్షులు సంజీవ్ కుమార్ రాజుపాలెం మండలాధ్యక్షులు గోపు లక్ష్మీనరసింహులు నాగమల్ల నాగరాజు మాజీ రూరల్ మండలాధ్యక్షులు కంబగిరి గంగాధర్ ఉలసాల రామచంద్రుడు, మహిళా మోర్చా సి. వి. జయలక్ష్మి తదితరులు స్వాగతం పలికారు. శ్రీనివాసులు ఎంపీకి శాలువా కప్పి ఎంపీగా గెలిచినందుకు అభినందనలు తెలియజేశారు. అనంతరం ఎయిర్పోర్ట్ నుంచి పోట్లదుర్తికి ర్యాలీగా వెళ్లారు.

## ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే వరద, టిడిపి నాయకులు



పోట్లదుర్తి గ్రామ వాసి, ఎంపీ రమేష్ నాయుడు శుక్రవారం స్వగ్రామానికి విచ్చేసిన సందర్భంలో మార్గమధ్యంలోని ప్రొద్దుటూరు లో ఆయనకు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ఘన స్వాగతం పలికారు. అనకాపల్లి ఎంపీగా గెలిచి మొదటిసారి సొంత గడ్డ పోట్లదుర్తి గ్రామానికి విచ్చేస్తున్న అనకాపల్లి పార్లమెంటు సభ్యులు రమేష్ నాయుడు కడప విమానాశ్రయం నుండి చెన్నూరు, ఖాజీపేట, మైదుకూరు, చాపాడు మీదుగా అభిమానుల బైక్ ర్యాలీలో ప్రొద్దుటూరు కు చేరుకోగా ప్రొద్దుటూరులో ఎమ్మెల్యే, టిడిపి నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఎంపీని గజమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సురేష్ నాయుడు, సర్పంచ్ శివ చంద్రారెడ్డి, టిడిపి రాష్ట్ర నాయకులు ముక్తియార్, బద్వేలి శ్రీనివాసులరెడ్డి, దుగ్గిరెడ్డి రఘునాథ రెడ్డి నల్లబోతుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** నేడు రెండవ శనివారం సందర్భంగా ప్రొద్దుటూరు పట్టణంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ప్రొద్దుటూరు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు 132 కెవి ప్రొద్దుటూరు సబ్ స్టేషన్ పరిధిలోని 33/11 కెవి సబ్ స్టేషన్ లకు వచ్చు విద్యుత్ పంపిణి నెట్ వర్క్ బలోపేతం కోసం మరియు డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్స్ మరియు సంబంధిత లైన్స్ మైంటైనెన్స్ కొరకు అన్ని 33 కెవి ఫీడర్లు మరియు పలు 11 కెవి ఫీడర్ల మైంటైనెన్స్ చేయుట కొరకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని వివరించారు. అసౌకర్యానికి ప్రజలు సహకరించాలని కోరారు.

# నేడు విద్యుత్ కి అంతరాయం

**రాజంపేట టౌన్ సూర్య వాస్తవం:** సబ్ స్టేషన్ నందు బస్ బార్ మారుస్తున్న కారణంగా, సమీపం లో ఉన్నటువంటి చెట్లు తొలగించే కార్యక్రమం మరియు సబ్ స్టేషన్ నందు మరమత్తులు చేయదలచాము. కావున, లిరాజంపేట టౌన్లి మరియు 33/11 కేవీ బ్రాహ్మణ పల్లి, ఆకేపాడు, తాళ్ళపాక,హెచ్ చేర్లో పల్లి,కట్ట కింద పల్లి, కొండ్లో పల్లి, మందరం, పి వి జీ పల్లి, దొండ్లో పల్లి, రెడ్డి పల్లి, వత్తలూరు, బావికాడ పల్లి, కొండూరు, పెనగలురు, బెస్తపల్లి, టి. జీ. పల్లి సబ్ స్టేషన్ మరియు వీటి పరిది లో ఉన్న పరిసర గ్రామీణ ప్రాంతాలలో 'విద్యుత్ సరఫరా' ఉదయం 08.00 నుంచి మధ్యాహ్నం 02.00 గంటల వరకులి నిలిపి వేయబడును.

# ఎంపీ సీఎం రమేష్ని గజమాలతో సన్మానించిన మైదుకూరు బిజెపి ఇంచార్జ్



**మైదుకూరు సూర్య వాస్తవం:** అనకాపల్లి ఎంపీగా గెలిచి తొలిసారిగా సొంత కడప జిల్లాకు వచ్చి మైదుకూరులో అడుగుపెట్టిన సందర్భంగా మైదుకూరు బిజెపి ఇన్చార్జ్ మాచనూరు సుబ్బరాయుడు ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛం ఇచ్చి దుస్సాల్వాతో సన్మానించి బాన సంచారాలతో మరియు క్రేన్ తో భారీ గజమాలతో సీఎం రమేష్ నాయుడు గారికి స్వాగతం పలకడం జరిగింది. ఉదయం కడప విమానాశ్రయం నుంచి దేవుని కడప ఆలయంలో దర్శనం, పెద్ద దర్గాలో సందర్శన చేయనున్న ఎంపీ సీఎం రమేష్ అనంతరం రోడ్డు మార్గాన అలంఖాన్ పల్లె, చెన్నూరు, ఖాజీపేట, మైదుకూరు, ప్రొద్దుటూరు మీదుగా ర్యాలీగా పోట్లదుర్తికి చేరుకున్న ఎంపీ సీఎం రమేష్ దారి మధ్యలో కూటమి నాయకులు స్వాగతం పలుకుతూ భారతీయ జనతా పార్టీ ప్రధాని నరేంద్ర మోడీ గారి మరియు సీఎం రమేష్ నాయుడు గారి బ్యానర్లతో స్వాగతాలు పలకడం కడప విమానాశ్రయం నుంచి కార్లలో ర్యాలీగా జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కూటమి అభ్యర్థులు పాల్గొనడం జరిగింది.

# మాతృ, శిశు మరణాలు అరికట్టాలి : డిఎంహెచ్ఓ డా. ఈబి దేవి



**అనంతపురం వైద్యం(సూర్య వాస్తవం):** మాతృ మరియు శిశు మరణాలు అరికట్టాలని డిఎంహెచ్ఓ డా. ఈబి.దేవి ఆదేశించారు. నగరంలోని డిఎంహెచ్ఓ కార్యాలయంలో శుక్రవారం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. ఈబి.దేవి అధ్యక్షతన గత మాసంలో జిల్లాలో జరిగిన మాతృమరణాలు మరియు శిశు మరణాలకు గల కారణాలుపైన సంబంధిత ఆ ప్రాంత డాక్టర్స్ మరియు సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమీక్షా సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ మాతృమరణాలు శిశుమరణాలు నివారించాలని, ముఖ్యంగా శిశు మరణం కానీ, మాతృ మరణం కానీ జరిగినప్పుడు మరణానికి ముందు ఏ రకమైన ఇబ్బందులు ఎదురైనాయి, మరణానికి గల కారణాలు తెలుసుకొని మరోసారి అలాంటి కారణంతో మరణం జరగకుండా డాక్టర్స్, సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే గర్భిణీ స్త్రీ డెలివరీ తరువాత కూడా తగిన జాగ్రతలు తీసుకోవాలన్నారు. ఐసిడియస్ ప్రాజెక్టు వారు గర్భిణీ స్త్రీ లకు అందించే న్యూట్రిషన్ ఫుడ్ ను వారు సంపూర్ణముగా తీసుకొనేలా చూసి రక్త హీనతతో బాధ పడకుండా చూడాలన్నారు. అలాగే మాతృ మరణం జరిగినపుడు జిల్లా నోడల్ టీం కూడా క్షేత్రస్థాయికి వెళ్లి విచారించాలన్నారు. ప్రతి గర్భిణీ స్త్రీని 12 వారాలులోపు రిజిస్ట్రార్ చేసుకొని ఆమెకు అన్నిరకాల వైద్య పరీక్షలు, వైద్యసేవలు అందించాలని కోరారు. ఏ తల్లి ప్రసవ అనంతరం అధిక రక్తస్రావంతో మరణించ కూడదని, ప్రతి గర్భిణీ స్త్రీని పరీక్షించాలని, ప్రమాదకర లక్షణాలు వున్న గర్భిణీ స్త్రీల పట్ల తగిన జాగ్రతలు తీసుకొంటూ సుఖప్రసవం జరిగేలా చూడాలని ఆదేశించారు. రక్తహీనత వున్నా, గుండె సంబంధిత సమస్యలు వున్నా తక్కువ ఎత్తు, తల్లి గర్భంలో ఉమ్మనీరు తక్కవ వున్నా, బిడ్డ పెరుగుదల లేకపోయినా, హైరిస్క్ గర్భవతులను గుర్తించి వారికి ప్రత్యేక వైద్యసేవలు అందించాలన్నారు. ఆశాడే రోజున ప్రాథమిక ఆరోగ్య కేంద్రము డాక్టర్స్, వైద్య సిబ్బందికి, గర్భిణీ స్త్రీలకు, తల్లి మరియు బిడ్డ కు సంబంధించిన ఆరోగ్యంపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. శిశు మరణాల విషయంలో కూడా తగిన జాగ్రతలు తీసుకోవాలన్నారు. ఏ శిశువు అయినా నెలలు నిండక పుట్టినా, లేదా తక్కువ బరువుతో పుట్టినా, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడుతునన్నా యన్ఆర్సిలో చేర్పించి పిల్లల ఆరోగ్యం కాపాడాలన్నారు. మాల్ న్యూట్రిషన్ వల్ల ఏ శిశువు మరణించకూడదన్నారు. పుట్టిన ప్రతి శిశువుకు గంటలోపు తల్లిపాలు తాగించాలన్నారు. బుడ్డి పాలు తాగించడం మంచిది కాదన్నారు. ప్రతి తల్లి శిశువుకు పాలిచ్చు టెక్నిక్స్ తెలుసుకోవాలన్నారు. అంతిమంగా ఏ శిశువు జన్మిస్తూ మరణించకూడదు, ఏ తల్లి జన్మనిస్తూ మరణించకూడదని తెలిపారు. ఈ సమావేశంలో డి.సి.హెచ్.యస్ డా.డేవిడ్ సెల్వీమన్ రాజ్, డిఐఓ డా.యుగంధర్, ఐసిడియస్ పిడి డా.శ్రీదేవి, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి డాక్టర్స్ డా.నవీన్ కుమార్, డా. ఇందిరా ప్రియదర్శిని, డా.శంకర్ నారాయణ, యంపిహెచ్ఓ ఈఓ లక్ష్మన్న, యంపిహెచ్ఓ హేమలత, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# భూసార పరీక్షలు తప్పనిసరిగా చేయించాలి

**లక్కిరెడ్డిపల్లె సూర్య వాస్తవం న్యూస్:** ప్రతి ఏటా పంట పూర్తయిన తర్వాత భూసార పరీక్షలు తప్పనిసరిగా చేయించాలని లక్కిరెడ్డిపల్లె వ్యవసాయ సహాయ సంచాలకులు జయారాణి పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంపూర్ణత అభియాన్ ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాచపల్లి గ్రామంలో ముప్పాల ఆనంద్ రాజు అనే రైతు పొలంలో భూసార పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఏడీ జయరాణి మాట్లాడుతూ ప్రతి రైతు తమకున్న కొద్దిపాటి పొలంలో ప్రతి ఏటా భూసార పరీక్షలు తప్పనిసరిగా చేయించాలన్నారు.మట్టి నమూనాలు సేకరించే విధానంలో పొలం నందు జిగ్జాగ్ పద్ధతిలో 8 చోట్ల వి ఆకారంలో మట్టిని తవ్వి సేకరించిన మట్టిని క్వార్టరింగ్ పద్ధతిలో నాలుగు సమభాగాలుగా చేసి వ్యర్థ భాగాలను తీసివేసి రెండు భాగాలను కలిపి జల్లెడ పడుతూ అరకిలో మట్టిని పాలిథిన్ కవర్లలో నింపి అందులో రైతు వివరాలతో ప్రయోగశాలకు పంపిస్తామని ఆమె తెలియజేశారు.భూసార పరీక్షలు చేయడం వలన ఎరువుల ఖర్చులు తగ్గుతాయన్నారు. భూసార పరీక్షల వలన భూమిలోని పోషకాలు ఎంత మోతాదులో ఉన్నాయో తెలుసుకోవచ్చన్నారు. సేంద్రియ కర్బుణము, ఉదజని సూచిక, లవణాల లభ్యత, సూక్ష్మ పోషకాల లభ్యతను తెలుసుకోవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లె నీతి అభియోగ్ అధికారి వెంకటరామిరెడ్డి ,వ్యవసాయ విస్తరణ అధికారులు కెరోలిన్, చాన్ భాష, అనూష, రైతు సేవా కేంద్రం అధికారి నాగరాజు ,పవన్, సాయి ,కీర్తి ,పరిమళ, రమేష్ రెడ్డి రైతులు పాల్గొన్నారు.





# నాబార్డ్ వారి సౌజన్యంతో మామిడి తోటల పెంపకం

**లక్కిరెడ్డిపల్లి సూర్య వాస్తవం:** నాబార్డ్ వారి సౌజన్యంతో నాబార్డ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వాటర్ షెడ్డు ప్రాజెక్టు ద్వారా శుక్రవారం బత్తిన వాండ్ల పల్లెలో మామిడి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా వాటర్ షెడ్ చైర్మన్ బీవీ రత్నం మాట్లాడుతూ డబ్ల్యు.ఎఫ్ నాబార్డ్ వాటర్ షెడ్ ద్వారా మూడు సంవత్సరాలుగా కస్తూరిరాజుగారి పల్లె గ్రామంలో వాటర్ షెడ్ ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.వాటర్ షెడ్ ద్వారా భూ సంరక్షణ ,నీటి సంరక్షణ, ఉద్యానవన పండ్ల తోటలు పెంపకం రైతుల జీవనోపాధిని పెంపొందించడం కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. కస్తూరిరాజుగారిపల్లె పంచాయతీలో సుమారు 50 ఎకరాలలో మామిడి తోటలు పెంపకం కోసం మొక్కలు అందజేశామన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్.హెచ్.జి.బి. ఎం.ఎస్ సంస్థ అధినేత రాజనాయుడు ,వీరనాగయ్య రైతులు పాల్గొన్నారు.

# డయేరియా, లెప్రసి టీకాలపై విద్యార్థులకు అవగాహన



**వాయల్పాడు సూర్య వాస్తవం:** మండలం లోని చింతపర్తి పి.హెచ్.సి.పరిధిలో ఉన్న చింతపర్తి లోని ఉన్నత పాఠశాలలో విద్యార్థులు కు డాక్టర్ జులేఖ బేగం ఆధ్వర్యంలో స్టాప్ డయేరియా, డెంగీ, లెప్రసి మరియు పెద్దల బి.సి.జి.టీకాలపై అవగాహన ప్రధానోపాధ్యాయులు రెడ్డెప్ప రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. స్టాప్ డయేరియా లో భాగంగా ముందుగా విద్యార్థులకు చేతుల శుభ్రత లోని 6 దశలను హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ చేసి చూపించి అనంతరం ఒక విద్యార్థి చేత చేయించారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని తెలిపారు. 5సం లోపు ఉన్న పిల్లల ఇంటికి 2 ఓ.ఆర్.ఎస్ పాకెట్స్ పంపిణీ చేశామని చెప్పారు. అలాగే ఓ.ఆర్.ఎస్ ఎలా తయారు చేసుకోవాలి, ఎక్కడ లభిస్తాయి అని వివరించారు. స్పర్శ,నొప్పి లేని మచ్చలు ,రాగి రంగులో ఉంటాయని,మచ్చ ఉన్న ప్రాంతాల్లో వెంట్రుకలు మొలచవని,చమట పట్టదని ఈలాంటి మచ్చలు ఉంటే లెప్రసి వ్యాధి కావచ్చు అని ఈనెల 18 నుండి ఆగస్ట్ 2వ తేదీ వరకు ఇంటింటి లెప్రసి సర్వే జరుగుతుంది అన్నారు. ప్రతీ శుక్రవారం డ్రై డే పాటించాలని,ఇళ్ల పరిసరాల్లో నిల్వ నీళ్లు లేకుండా చేసుకోవాలని అన్నారు. పెద్దల బి.సి.జి టీకాలు ఆరు వర్గాల వారు తప్పనిసరిగా వేయించుకోవాలి అన్నారు. అనంతరం నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో సి.హెచ్.ఓ.ఇందిరా,హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ,ఆరోగ్య పర్యవేక్షకులు సుధాకర్,భానుభి,ఏ. ఎన్. ఎమ్.హృదఈస్వరి,ఆశాకార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సంక్షేమ బోర్డు పున రుద్ధ రించి కార్మికులను ఆదుకోవాలి.

**కాశి నాయన (కలసపాడు)సూర్య వాస్తవం:** సంక్షేమ బోర్డు పున రుద్ధరించీ పెండింగ్ లో ఉన్న భవన నిర్మాణ కార్మికులక్లెయిమ్స్ త్వరగా పరిష్కరించాలని మండల కేంద్రమైన కలస పాడు లోని అంకాలమ్మ గుడి వద్ద శుక్ర వారం జరిగిన సమావేశంలో భవన నిర్మాణ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రామాంజనేయులు, లింగన్న, జిల్లా కార్యదర్శి పిడుగు మస్తాన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల సంక్షేమ బోర్డు పున రుద్ధరణ జరగ నందువల్ల కార్మికుల సమస్యలు పెండింగ్ లో ఉన్న కారణంగా కార్మికులకు సంబందించిన, క్లేయిములు కాక పోవడం తో జిల్లా వ్యాప్తంగా 4500లకార్మిక కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. పక్క రాష్ట్రాలతో పాటు మన రాష్ట్రం లో కూడా ప్రతి పండుగకు కార్మికులందరికీ కార్డు వసతి కల్పించి పెండింగ్ లో ఉన్న క్లేయిము లన్ని బోర్డు సమావేశం ఏర్పాటు చేసి వెంటనే పరిష్కించాలని కోరారు. ఈ కార్య క్రమం లో గుడిమే సునిల్, పీ ర య్య, కాశయ్య, రమణా రెడ్డి, శ్రీను, షరీఫ్, రసూల్, పాపయ్య తదితర కార్మిక నాయకులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి



**బంగారుపాళ్యం సూర్య వాస్తవం:**బంగారుపాళ్యం మండలం మొగిలి ఘాట్ నందు స్కూటర్ను అతి వేగంగా నడిపిన ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులలో ఒక వ్యక్తి మరణించగా మరొక వ్యక్తికి గాయాలు అయ్యాయి. బంగారుపాళ్యం పోలీసుల కథనం మేరకు ఈనెల 10వ తేదీ బుధవారం సాయంత్రం ఐదున్నర గంటలకు ఎం మధు (35) రాయల్ ఎన్ఫీల్డ్ మోటార్ సైకిల్ లో తన బామ్మర్ది భరత్ కుమార్ నాగరాజును తీసుకొని తన స్వగ్రామానికి సూళ్లూరుపేట నుండి వాయల్పాడు కు పలమనేరు మీదుగా వెళుచుండగా మొగిలి ఘాటు వద్ద అతి వేగంగా నడుపుచుండగా అడవి పందులు అడ్డు రావడంతో అదుపుతప్పి ప్రమాదం జరిగింది. వీరిని తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించగా మధు గురువారం రాత్రి 10 గంటలకు చనిపోయాడు. తిరుపతి రుయా ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి చనిపోయిన మధు కుమార్ ను వారి బంధువులకు అప్పగించి, బంగారుపాళ్యం అప్గ్రేడ్ పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ మల్లప్ప నాయుడు కేసు నమోదు చేశారు.

# బోడబండ్ల గ్రామానికి వెళ్లే రహదారి బురదమయం

**బంగారుపాళ్యం సూర్య వాస్తవం:**బంగారుపాళ్యం మండలం బోడబండ్ల గ్రామానికి వెళ్లే రహదారిలో నేషనల్ హైవే వారు బ్రిడ్జి నిర్మాణం చేపట్టారు. ఈమధ్య కురుస్తున్న వర్షాలకు బ్రిడ్జి కింద వెళ్లే రహదారిలో గ్రామం లోపలికి వెళ్లాలన్న టు వీలర్ లో వెళ్లే ప్రయాణికులు క్రింద పడిపోయే పరిస్థితి ఏర్పడుచున్నది. ఈ విషయం పట్ల శుక్రవారం హైవే వారిని సంప్రదించగా త్వరితగతిన నీటిని బయటికి పంపే విధంగా ఏర్పాట్లు చేస్తామని, ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూస్తామని దిలీప్ కన్స్ట్రక్షన్ మేనేజర్ సిద్ధార్థ జైన్ బోడబండ్ల గ్రామస్తులకు తెలిపారు.

# విమానాశ్రయ నిర్మాణానికి భూములు త్యాగం చేశాం నష్టపరిహారమిచ్చి ఆదుకోండి

## -జిల్లా కలెక్టర్‌కు రామాపురం దళిత మొర



**కుప్పం, సూర్య వాస్తవం:** కుప్పం నియోజకవర్గంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారధ్యంలో శాంతిపురం రామకుప్పం మండలాల పరిధిలో విమానాశ్రయ నిర్మాణానికి చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా గురువారం చిత్తూరు జిల్లా కలెక్టర్ విమానాశ్రయ నిర్మాణ పనుల కోసం ఏర్పాటుచేసిన భూములను ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్గో ఎయిర్పోర్ట్, టైడల్ పార్క్ భూముల పరిశీలనకు వచ్చిన చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, పట్టభద్రుల ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ల ఎదుట విమానాశ్రయ భూబాధితులైన దళిత మాదిగలు తమ గోడును వెళ్ళబోసుకున్నారు. 2019 ఫిబ్రవరి నెల 16న ప్రభుత్వం తమ భూములను స్వాధీనం చేసుకొని నష్టపరిహారం చెల్లించలేదని తమకు దరఖాస్తు పట్టా భూముల్లో పాస్ బుక్ లు ఉన్నాకూడా వాటిని పరిగణలోకి తీసుకోకుండా ఆన్లైన్లో ప్రభుత్వ భూమిగా నమోదు చేసిందని కలెక్టర్ ఎమ్మెల్సీ లకు విన్నవించారు. విమానాశ్రయ, టైడల్ పార్క్ భూసేకరణ నిమిత్తం ప్రభుత్వం అందజేసే నష్టపరిహారానికి అర్హులుగా తమను గుర్తించాలని వారు కలెక్టర్, ఎమ్మెల్సీలను కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించి న్యాయం చేస్తామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ లు వారికి హామీ ఇచ్చారు.

తమ గ్రామంలో గత 20 రోజుల నుండి నీటి సమస్య ఏర్పడిందని, తక్షణమే చర్యలు తీసుకోవాలంటూ జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ను రామాపురం గ్రామ మహిళలు మహిళలు వేడుకున్నారు. దీంతో తక్షణమే స్పందించిన కలెక్టర్ సాయంత్రం లోపు లోపు అధికారులను పంపించి నీటి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కుప్పం ఇంచార్జ్ పిఎస్ మునిరత్నం, రాష్ట్ర సమన్వయ కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సురేష్ బాబు, నేతలు దాము, జాకీర్, మంజునాథ్, శాంతి పురం టిడిపి మండల అధ్యక్షుడు భాష్యం విశ్వనాథ నాయుడు,జనసేన పార్టీ నేతలు, నరేష్, వేణు, ఇతర నేతలు పాల్గొన్నారు.

# ఘనంగా గూగూడు కుల్లాయి స్వామి ఐదవ సరిగెత్తు



**నార్పల సూర్య వాస్తవం:** మహిమాన్వితుడు గూగూడు కుల్లాయ స్వామి ఐదవ సరిగెత్త శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా స్వామివారికి భక్తులు సమర్పించిన వెండి నగీషాలతోపాటు , బంగారు ఆభరణాలు, స్వామివారికి పట్టు వస్త్రాలతో శోభాయ మానంగా అలంకరించారు. అంతేకాకుండా గులాబీ సన్నజాజి మాలలతో కూడా ప్రత్యేక అలంకరణ చేశారు. ఐదవ సరిగెత్తును పురస్కరించుకుని మకానంలో గుమ్మడం పీ, పెద్ద వెండి గొడుగు , మేజా కట్టెను నిలిపి పూజలు చేశారు. కుల్లాయి స్వామికి వచ్చిన భక్తులకు ఆలయ పరిసర ప్రాంతాల్లో చెక్కరించ చదివింపులు చేయించడానికి అనుకూలంగా క్యూలైన్లు ఏర్పాటు చేశారు. స్వామివారికి మొక్కుబడి ఉన్న భక్తులు చక్కెర ఎండుకొబ్బరి సమర్పించారు. అగ్నిగుండంలో ముక్కుబడి ఉన్న భక్తులు ముద్దు దుంగలను సమర్పించారు. ముస్లిం సోదరులు పకీలమాల ధరించడానికి కుల్లా మఖానంలోకి కిచిడి పానకాలతో హాజరై ప్రధాన అర్చకులు హుస్సేనప్పతో చదివింపులు చేయించి మాల ధరించారు. ఈ మాల విశేషం గురించి ఆలయ ప్రధాన అర్చకులు హుస్సేనప్ప" సూర్య వాస్తవం" ప్రతినిధి తో మాట్లాడుతూ నేటి నుంచి స్వామివారు జలధికి వెళ్లే ఐదవ రోజు వరకు ముస్లిం సోదరులు నియమ నిష్ఠలతో పకీర్ మాల ధరించి వారి జీవన విధానం ఉంటుందన్నారు. జలది రోజు రాత్రికి స్వామివారికి కందూరి చదివింపులు చేయించిఈ మాల తొలగించుతారన్నారు. గూగూడు కుల్లాయి స్వామి దేవాలయం పక్కన ఉన్నటువంటి ఆంజనేయస్వామి దేవాలయంలోని మూలవిరాట్ కు అర్చకులు వేణుగోపాలస్వామి పట్టు వస్త్రాలతో గులాబీ ,సన్నిజాజి పూలమాలతో శోభాయమానంగా అలంకరించారు. సంజీవరాయనికి వెండి బంగారు ఆభరణాలతో భక్తుల సందర్శనార్థం తీర్చిదిద్దారు. స్వామివారికి ముస్లింలు, హిందువులు కలిసి టెంకాయలు కొట్టి పూలమాలతో పూజలు అందించారు. ఎక్కడా లేని ప్రత్యేకత సాంప్రదాయంఇక్కడ ఉండడం విశేషం. బ్రహ్మోత్సవాలకు గూగూడు గ్రామానికి చేరుకునే భక్తాదుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. భక్తుల రద్దీనీ దృష్టిలో ఉంచుకొని ఆర్టీసీ వారు ప్రత్యేక బస్సులు నడుపుతున్నారు. సప్లై అంగళ్లు, హోటల్లను దేవాదాయ భూముల్లో, ప్రైవేటు భూముల్లో గుడారాలు వేసుకుని సిద్ధంగా ఉన్నారు. స్నాన వాటికి వద్ద కళ్యాణకట్ట దగ్గర ప్రత్యేక పందిరిలు ఏర్పాటు చేయడంతో పాటు దుస్తులు మార్చుకోవడానికి మహిళలకు ప్రత్యేక పందిర్లు వేయించారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి సాకేతపురం శోభ బ్రహ్మోత్సవాలను దిగ్విజయం చేయడానికి ప్రతి ఒక్క శాఖ వారితోను సమన్వయం చేసుకుంటూ భక్తులకు ఏర్పాట్లు చేయడంలో నిమగ్నమయ్యారు. దీనికి తోడు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా దేవాదాయ శాఖ వారు పోలీసు శాఖ వారు శాంతి భద్రతలు పర్యవేక్షిస్తున్నారు .గ్రామంలోకి వచ్చే భక్తులకు పారిశుద్ధ్యం త్రాగునీటి సమస్య రాకుండా డిఎల్పిఓ సుమన జయంతి ఎంపీడీవో రాముడు, ఈ ఓ ఆర్ డి శైలజ రాణి, గ్రామ కార్యదర్శి వెంకటరెడ్డి పర్యవేక్షణలో గ్రామంలో పారిశుద్ధ చర్యలు చేపట్టి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లను చూస్తున్నారు. దీనికి తోడు ఆర్డబ్ల్యూసీ ఏఈ రవీంద్రనాథ్ రెడ్డి గ్రామంలోనికి నీటి సరఫరా చేయడానికి అన్ని విభాగాల వారిని సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారినీ సాకేతపురం శోభ ,ప్రధాన అర్చకులు హుసేనప్ప ,వీఆర్వో వంశీ ,గ్రామ కార్యదర్శి వెంకటరెడ్డి, గ్రామ సర్పంచ్ రమణకుమారి శివయ్య, ఎంపీటీసీ రాజారెడ్డిరెడ్డి, గ్రామ పెద్దలు ఓబులేసు డీలర్ రాజన్న, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ రాజన్న, జాఫర్,నరసింహులు లింగమయ్య, దేవాదాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 14న మెగా ఉచిత వైద్య శిబిరం




**అన్నమయ్య సూర్య వాస్తవం :**రాయచోటి పట్టణంలో ఈ నెల 14న నిర్వహించి తలపెట్టిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని విజయవంతం చేయాలని ఏం.ఏ వెల్ఫేర్ సొసైటీ జనరల్ సెక్రెటరీ ఎస్ నహవీల్ భాష, లైఫ్ కేర్ క్లినిక్ వైద్యులు డాక్టర్ జక్రియ అహ్మద్, మాజీ ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ అధ్యక్షులు ఎస్.కె హుస్సేన్ లు కోరారు. శుక్రవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లా డుతూ శిబిరము ఎంఏ వెల్ఫేర్ సొసైటీ, లైఫ్ కేర్ క్లినిక్, షిఫా ఆస్పత్రిల ఆధ్వర్యంలో నిర్వహింపబడుతుందన్నారు. పట్టణంలో ఎక్కువ శాతం పేదలు ఉన్న కొత్తపల్లి ప్రాంత ప్రజల సౌకర్యార్ధం శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నాం అన్నారు. పట్టణంలోని బడికరిమియా మసీదు ఆవరణంలో శిబిరం జరుగుతుందన్నారు. శిబిరాన్ని రాష్ట్ర రవాణా, యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభిస్తారన్నారు. ఆయనతో పాటు ముఖ్య అతిథులుగా కలెక్టర్ చామకూరి శ్రీధర్, జిల్లా ఎస్పీ కృష్ణారావు, మాజీ టీటీడీ బోర్డు సభ్యుడు సుగవాసి ప్రసాద్ బాబులు హాజరవుతారన్నారు. శిబిరానికి విచ్చేయు రోగులకు స్పెషలిస్ట్ డాక్టర్ లచే ఉచిత వైద్య సేవలు అందించబడ తాయన్నారు. అలాగే రోగులకు అవసరమైన మందులను తమ ఎంఏ వెల్ఫేర్ సొసైటీ తరపున ఉచితంగా అందచేస్తామన్నారు. రాయచోటితో పాటు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సొసైటీ సభ్యులు ఏజాస్ భాష, షేక్ రబ్బానీ, షేక్ మొహమ్మద్ గౌస్, ఖాదర్ బాషా(శివాజీ బీడి), షేక్ మన్సూర్ అలీ, అభు బాకర్, జాఫర్, జాబీవుల్లా, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## భూ భాదితులకు న్యాయం చేయాలని కలెక్టర్‌ను కోరిన ఎంఎస్ పి నేతలు

**శాంతిపురం, సూర్య వాస్తవం:** చిత్తూరు జిల్లా శాంతిపురం మండలంలో కార్గో విమానాశ్రయం, టైడల్ పార్క్ నిర్మాణానికి కేటాయించిన భూములను పరిశీలించేందుకు కలెక్టర్ సుమిత్ కుమార్ విచ్చేశారు. ఈ సందర్భంగా మహాజన సోషలిస్టు పార్టీ నేతలు దేవరాజు మాదిగ పలువురు దళిత నాయకులు ఆయనను కలిశారు. ఈ సందర్భంగా రామాపురం స్థానిక ఎస్సీ మాదిగల భూములను ఏర్పోర్ట్ నిర్మాణానికి ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటోందని కలెక్టర్ కు తెలియజేశారు. అందులో టైడల్ సిల్క్ ఫ్యాక్టరీ కోసం కొంతమంది దళిత మాదిగల భూములను కొంతమేరకు తీసుకున్నారని వాటికి సంబంధించిన ఒరిజినల్ పట్టా మరియు పాస్ పుస్తకాలు తమవద్దే ఉన్నాయని చెప్పారు. ఎయిర్పోర్ట్ కు సంబంధించిన కొంతమంది భూములు కూడా కోల్పోవడం జరిగిందని తమకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ ఎమ్మెల్సీల దృష్టికి తీసుకొచ్చారు. దీంతోస్పందించిన జిల్లా కలెక్టర్ భూమి సాగులో ఉన్నవారి రికార్డులు పరిశీలించిన మీదట ఖచ్చితంగా దళితులకు న్యాయం చేస్తానని హామీ



ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ పి నాయకుడు దేవరాజు మాదిగ, దళిత ఉద్యమకారుడు బాల చంద్రబాబు రామాపురం దళిత మాదిగ గ్రామస్తులు పాల్గొన్నారు.

## హిందూపురంలో నిత్యవసర వస్తువుల కౌంటర్ ప్రారంభం

**హిందూపురం టౌన్ (సూర్య వాస్తవం )** జిల్లా పౌర సరఫరాల శాఖ సౌజన్యంతో స్థానిక సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ హారతి ఆధ్వర్యంలో శుక్రవారం మున్సిపల్ మార్కెట్ భవన సమదాయంలో నిత్యవసర వస్తువుల పంపిణీ కౌంటర్ ప్రారంభించారు, ఈ సందర్భంగా టిడిపి మున్సిపల్ 6వార్డ్ కౌన్సిలర్ డి రమేష్, టిడిపి నాయకుల సమక్షంలో నిత్యవసర వస్తువుల కౌంటర్ కేంద్రం ప్రారంభించారు, సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ హారతి మాట్లాడుతూ మార్కెట్లో నిత్యవసర వస్తువుల ధరలు రోజు రోజు పెరిగిపోతుండడంతో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో దృఢ సంకల్పంతో నిరుపేదలకు అండగా ఉండాలన్న ఉద్దేశంతో నిర్దేశించిన ధరల తో నాణ్యమైన కందిపప్పు, సోనా మసూరి బియ్యం విక్రయించడం జరుగుతుందన్నారు, ప్రభుత్వ సబ్సిడీ పోను కిలో కందిపప్పు160 రూపాయలు, బిపిటి సోనా మసూరి బియ్యం కిలో49 రూపాయలు, మసూరి స్టీమ్ బియ్యం కిలో48 రూపాయలకు



విక్రయించడం జరుగుతుందన్నారు, ఈ అవకాశాన్ని నిరుపేదలు సద్వినియం చేసుకోవాలని ఆమె కోరారు.

## ఎకో సెన్సిటివ్ జోన్ పరిధిలో సమస్యలు పరిష్కరించండి

### -తిరుపతి జిల్లా కలెక్టర్‌తో ఎంపీ గురుమూర్తి భేటీ

**తిరుపతి సూర్య వాస్తవం:** తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి నేడు తిరుపతి జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్ ని ఆయన కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యంగా ఎకో సెన్సిటివ్ జోన్ పరిధిలో ఉన్న ప్రజల జీవన విధానం దుర్భరంగా మారిందని, గూడూరు, సూళ్లూరుపేట నియోజకవర్గాలకు సంబందించిన వాకాడు,



చిట్టమూరు, తడ మండలాలు ఈ జోన్ పరిధిలో ఉన్నాయని గత మూడు సంవత్సరాలుగా వారి సమస్యల పరిష్కారానికి పోరాడుతున్నామని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఎకో సెన్సిటివ్ జోన్ పరిధిలో శాశ్వత రహదారులు నిర్మించలేనందున వర్షాకాలంలో రోడ్లు పూర్తిగా పాడైపోయి ప్రయాణం సాగించలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయని అత్యవసర సమయాలలో కనీసం అంబులెన్సు కూడా ప్రయాణం సాగించలేని పరిస్థితులు ఉన్నాయని కలెక్టర్ కి వివరించారు. ఈ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్, చైర్మన్ గా ఒక కమిటీ నియమింపబడిందని మునుపటి కలెక్టర్ లక్ష్మి షా ఎకో సెన్సిటివ్ జోన్ ప్రాంతంలో పర్యటించి సమస్యల పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని కానీ తదుపరి ఏర్పడిన పరిస్థితులలో ఆయన మారిపోవడంతో సమస్యలు పరిష్కరింపబడలేదని కావున వీలైనంత త్వరగా కమిటీ మీటింగ్ ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారానికి సహకరించాలని కోరారు. సావధానంగా విన్న కలెక్టర్ త్వరలోనే కమిటీ మీటింగ్ ఏర్పాటు చేసి సమస్యల పరిష్కరిస్తామని తెలియజేసారు.

## కర్ణాటక మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

**శాంతిపురం సూర్య వాస్తవం:** అక్రమంగా కర్ణాటక మద్యం తరలిస్తున్న వ్యక్తిని రాళ్ళబూదుగూరు పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు.వారి కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.మండల పరిధిలోని గెసికపల్లి కుప్పం రాష్ట్ర సరిహద్దు వద్ద స్థానిక పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా చిన్నకర్లగట్ట గ్రామానికి చెందిన గోవిందరాజులు కర్ణాటక రాష్ట్రం నుండీ అక్రమం గా తరలిస్తూ పట్టుబడ్డాడు.సుమారు 15 లీటర్ల టేట్రా ప్యాకెట్ల కర్ణాటక మధ్యాన్ని అతని నుండీ స్వాధీనం చేసుకున్నారు.అక్రమంగా కర్ణాటక మధ్యాన్ని తరలిస్తున్న గోవిందరాజుల ను అదుపులోకి తీసుకుని అతని వద్ద నుండీ కర్ణాటక మధ్యాన్ని స్వాదీనం చేసుకొని అతనిపై ఎక్సైజ్ కేసు నమోదుచేసి రిమాండు కు తరలించినట్లు రాళ్ళబూదుగూరు ఎస్సై ఐ. నరేష్ తెలిపారు. ఎవరైనా ఇతర రాష్ట్రాల నుండి మద్యాన్ని వేరే ఇతర మాదకద్రవ్యాలు, మత్తు పదార్ధాలను, అక్రమంగా మన రాష్ట్రం లోకి తీసుకునివస్తే, గ్రామాలలో బెల్ట్ షాపులు నిర్వహిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని అన్నారు. అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్సై నరేష్ తెలిపారు. ఎవరైనా గ్రామాలలో అక్రమంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న వారి గురించి పోలీస్ స్టేషన్లో ధైర్యంగా నిర్భయంగా ఫిర్యాదు చేయవచ్చని అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## అందరం కలిసి మండలాన్ని అభివృద్ధి చేద్దాం

### -అవినీతి లేని పాలనకు సహక రించండి-ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్

**దువ్వూరు సూర్య వాస్తవం :** అందరం కలిసి దువ్వూరు మండలంను అభివృద్ధి చేద్దామని మైదుకూరు తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో సభా భవనంలో ఉప మండల అధ్యక్షురాలు పీరుజాద రహమ్మతునిషా అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు నెలలకు ఒకసారి జరిగే మండల సర్వసభ్య సమావేశానికి అధికారులు దుమ్మా కొట్టడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు.అధికారులు సమావేశానికి రాకపోవడంపై మరోసారి ఇలా జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు ఆదేశించారు. గతంలో రాజోలి ఆనకట్ట నిర్మాణం కోసం కాంగ్రెస్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్యమంత్రులు దివంగత నేత డాక్టర్ వైయస్ .రాజశేఖర్ రెడ్డి, వైయస్ జగన్మోహన్ రెడ్డిలు శిలాఫలకాలు వేసి తప్పుకోవడం వల్ల ఆ పనులు అక్కడే నిలిచిపోయాయని ఆయన విమర్శించారు. ప్రస్తుతం తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాజోలి ఆనకట్టను నిర్మించి తీరుతామని మాట ఇస్తున్నానని ఆయన అన్నారు.అందుకు సంబంధించిన పనుల కోసం సంబంధిత అధికారులతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడులను కలిసి చర్చించడం జరిగిందన్నారు.

## పెనుగొండ బాబయ్య స్వామిని దర్శించుకున్న జిల్లా ఎస్పీ...

**అనంతపురం క్రైమ్ సూర్య వాస్తవం:** పెనుగొండలో వెలిసిన బాబాయ్య స్వామి దర్గాను శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ శ్రీ ఎస్వీ మాధవ్ రెడ్డి కుటుంబ సమేతంగా బాబయ్య స్వామిని దర్శించుకున్నారు. శుక్రవారం పెనుగొండ బాబయ్య స్వామి దర్గాకు కుటుంబ సమేతంగా వెళ్లిన జిల్లా ఎస్పీకి బాబయ్య దర్గా కమిటీ నిర్వాహకులు, మరియు మత పెద్దలు, ముజావర్లులు ఎస్పీ గారికి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎంతో ప్రసిద్ధిగాంచిన పెనుగొండ బాబయ్య స్వామి దర్గా యొక్క ప్రాశస్తం, విశిష్టతను ఎస్పీ కి తెలియజేశారు. అనంతరం దర్గాలో వెలసిన బాబయ్య స్వామి సమాధిని కుటుంబంతో కలిసి వెళ్లి అక్కడ ముజావర్లు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఎస్పీ కుటుంబ సమేతంగా స్వామివారికి చాదర్



గల్ఫ్ శిరస్సుపై ధరించి తీసుకువచ్చి సమర్పించారు. అనంతరం ఎస్పీకి స్వామివారి ప్రసాదాలను అందజేశారు. ఆయన వెంట సిఐ సుబ్బరాయుడు, ఎస్సై రంగడు ,దర్గా కమిటీ నిర్వాహకులు ఉన్నారు.

## రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి

**వీరబల్లి సూర్య వాస్తవం:** ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా హైడ్రో పవర్ ప్రాజెక్ట్ ద్వారా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నమయ్య జిల్లా జిల్లా కలెక్టర్ ని సుంకు రవీంద్ర మత్స్యకార జేఏసీ కో కన్వీనర్ లాయర్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది వంగిమల్ల హైడ్రో పవర్ ప్రాజెక్టు సంబంధించి గౌరవ కలెక్టర్ తో మాట్లాడడం జరిగింది రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే ల్యాండ్ అక్వేషన్స్ స్టార్ట్ చేసి అవార్డు పాస్ చేసి రైతులను ఆదుకోవాలని గతంలో ఉన్న కలెక్టర్ గారు పంటలు పెట్టొద్దని చెప్పడంతో రైతులు సందిద్ధంలో ఉన్నారని వెంటనే పవర్ ప్రాజెక్ట్ సంబంధించి చొరవ చూపాలని మాట్లాడడం జరిగింది స్థానిక రైతులతో కలిసి మరొకసారి కలుస్తానని చెప్పడం జరిగింది స్పందించిన కలెక్టర్ గారు రాతపూర్వకంగా వినతి పత్రం ఇవ్వాలని మాట్లాడడం జరిగింది

## రమేష్ నాయుడుని కలిసిన జనసేన నాయకులు

**పోరుమామిళ్ల,సూర్య వాస్తవం:** అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ నాయుడు ను జనసేన నాయకులు ఆయన స్వగ్రామమైన కడప జిల్లా పోట్ల దుర్తిలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రఘు, రమణయ్య, రాళ్లపల్లి ప్రసాద్, శీలంశెట్టి లక్ష్మయ్య పాల్గొన్నారు.